తీన్మార్
తెలుగు దినపత్రిక

## రాజ్యాంగానికి రక్షణ ఏది?

మనకు ఎన్నో పండుగలు వస్తాయి. కానీ, కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలంతా జరుపు కునే పండుగలు స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం. రెండు పండుగల సందర్భంగా త్రివర్ణ పతా కాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేయడం ప్రతిపౌ రుని విధి. గణతంత్ర దినోత్సవం అంటే రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు. ప్రపంచంలో వివిధ దేశా ల్లోని వివిధ దేశాల రాజ్యాంగాలన్నింటికన్నా మన రాజ్యాంగం విశిష్టమై నది. అత్యుత్తమమైనది. మనది లిఖితరాజ్యాంగం. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం రాజ్యాంగాన్ని సవరించినట్టే, ఇతర వెనుకబడిన తరగతులను (ఒబీసీలను) గుర్తించి రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్రాలకు దత్తం చేయడానికి 127వ సవరణ చేశారు. సామాజిక న్యాయానికి మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పెద్దపీట వేయడానికి రాజ్యాంగం కల్పించిన వెసులు బాటే కారణం. అంటరా నితనాన్ని నిర్మూలిం చేందుకు రాజ్యాంగం పెద్ద పీట వేసింది. సమాజంలో అన్నివర్గాల వారూ సమష్టిగా, సామరస్యంతో కలిసి మెలిసి జీవించాలని మన రాజ్యాంగం ఘోషిస్తోంది. సామాజిక న్యాయ సూత్రాల అమలులో చాలా వరకూ పురోగతి కనిపిస్తున్నా, మహిళా సాధికారత విషయంలో మన దేశం ఇంకా వెనుకబడే ఉంది. ఈ విషయాన్నే రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రసార మాధ్యమాల ద్వారా దేశ ప్రజలకు ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. ప్రభుత్వం శరీరమైతే, రాజ్యాంగం ఆత్మలాంటిదని రాజ్యాంగ నిపుణులు అభివర్ణించారు. రాజ్యాంగానికి కట్టుబడిన వారికే ఈ దేశంలో స్థానం. ప్రజల అవ సరాలు, సంక్షేమం, హక్కులు కాపాడటం కోసమే రాజ్యాంగానికి సవరణలు జరిగాయి. వ్యక్తి కన్నా దేశం గొప్పదన్న మౌలిక సూత్రం ప్రకారం మన దేశం రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ వస్తున్నది. రాజ్యాంగం మౌలిక సూత్రాలకు అను గుణంగానే చట్టసభలు శాసనా లను చేయాల్సి ఉంటుంది. చట్టసభలు రూపొందించే శాసనాలను పరిశీలించి, సమీక్షించే అధికా రం న్యాయ వ్యవస్థ కు ఉంది. మన నాయకులు పార్లమెంటును దేవా లయంగానూ, రాజ్యాంగాన్ని భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి పవిత్ర గ్రంథాలుగా అభివర్ణిస్తుంటారు. చట్టసభల సభ్యులు రాజ్యాంగంతో పాటు తమ మతగ్రం థాలపై ప్రమాణ స్వీకారం చేస్తుంటారు. దేవుని మీద ప్రమాణం చేస్తున్నామని చెబుతూ దేవునికి అపచారం చేస్తున్నట్టే, రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగానికి అపచారం చేస్తున్నారు. అయితే, రాజ్యాం గాన్ని వక్రీకరించేందుకు నాయకులు ప్రయత్నించినా, రాజ్యాంగం మౌలిక సూ త్రాలను మార్చే ప్రయత్నం ఎవ రూ ఇంతవరకూ చేయ లేదు. చేద్దామని ప్రయత్నించినా అది వారి వల్ల కాలేదు. మనది లౌకిక, ప్రజాస్వా మ్య, సమసమాజ, సర్వసత్తాక ప్రభుత్వమని రాజ్యాంగంలో రాసుకున్నాం. దేశంలో అన్నివర్గాలకూ ఎటువంటి వివక్ష లేకుండా వారి హక్కు లను పరిరక్షిం చుకోవాలని రాజ్యాంగం నిర్దేశిస్తోంది. డాక్టర్ అంబేద్కర్ నేతృత్వంలోని కమిటీ వివిధ దేశాల రాజ్యాంగాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి చెక్కుచె దరని రీతిలో మన రాజ్యాంగాన్ని రూపొందించింది. రాజ్యాంగ రూపక ల్పనకు దాదాపు మూడేళ్ళు పట్టింది. ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఎన్ని సంక్షోభాలు వచ్చి నా, మన దేశం జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను తట్టుకుని నిలబడగలిగిందంటే మన రాజ్యాంగం ర క్షక కవచంలా కాపాడటమే కారణం. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం రాజ్యాంగాన్ని సవరిం చినట్టే, ఇతర వెనుకబడిన తరగతులను (ఒబీసీలను) గుర్తించి రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్రాలకు దత్తం చేయడానికి 127వ సవరణ చేశారు. సామాజిక న్యాయానికి మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు పెద్దపీట వేయడానికి రాజ్యాంగం కల్పించిన వెసులు బాటే కారణం. అంటరానితనాన్ని నిర్మూలిం చేందుకు రాజ్యాంగం పెద్ద పీట వేసింది. సమాజంలో అన్నివర్గాల వారూ సమష్టిగా, సామరస్యంతో కలిసి మెలిసి జీవించాలని మన రాజ్యాంగం ఘోషిస్తోంది. సామాజిక న్యాయ సూత్రాల అమలులో చాలా వరకూ పురోగతి కనిపిస్తున్నా, మహిళా సాధికారత విషయంలో మన దేశం ఇంకా వెనుకబడే ఉంది. ఈ విషయాన్నే రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రసార మాధ్యమాల ద్వారా దేశ ప్రజలకు ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. మహిళా సాధికారతను సాధించేందుకు పూర్వపు యూపీఏ ప్రభుత్వం తొలి మహిళా రాష్ట్రపతిగా ప్రతిభా పాటిల్‌ని ఎంపిక చేయగా, ప్రస్తుత ప్రధాని మోడీ చరిత్ర లో తొలిసారిగా గిరిజన మహిళను ఎంపిక చేశా రు. అయినప్పటికీ, మహిళా సాధికారతకోసం ఉద్దేశిం చిన చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటు గడప దాటడం లేదు. మహిళలపై లైంగిక దాడులను నిరోధించడానికి కేంద్రంలో అలనాటి యూపీ ఏ ప్రభుత్వం నిర్భయ చట్టాన్ని తెచ్చింది. రాష్ట్రాల పరిధి లో దిశ వంటి చట్టాలను తెచ్చాయి. అయినప్పటికీ మహి ళలపై లైంగిక దాడులు జరుగుతూనే ఉన్నాయి. అలాగే, గ్రామాల్లో పెత్తం దారీతనం, అంటరానితనం ఇంకా కొన్ని ప్రాంతాల్లో కొనసా గుతూనే ఉన్నాయి. రాజ్యాం గం కల్పించిన హక్కుకల గురించి ప్రజలకు అవగాహన లేకపోవడంవల్ల ఇటువంటివి జరుగు తు న్నాయన్న అభిప్రాయంలో నిజం ఎంతో ఉంది. సామా జిక న్యా యంతోపాటు మహిళా సాధికారత కోసం ఉద్య మాలు జరగాలి. రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నామని చెబు తూనే అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్య లు తీసుకున్న ప్పుడే రాజ్యాంగ రక్షణ జరిగి నట్టు.

# పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి నామినేషన్

- నిర్బంధాలతో ఎన్నికల్లో గెలవలేరు
- ఓటమి భయంతోనే కాంగ్రెస్ నేతలపై ఐటి దాడులు
- క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ దాఖలు
- నామినేషన్ కు హాజరైన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు





పాలేరు, ప్రతినిధి, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): నిర్బంధాలు ఐటి దాడులతో కాంగ్రెస్ గెలుపును ఆపలేరని, తద్వారా విజయం సాధించలేరని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తన క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీగా వెళ్లి ఖమ్మం రూరల్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో కలిసి పాలేరు నియోజకవర్గం అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. గురువారం తెల్లవారుజామున 3 గంటల



నుండి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన నివాసాలపై ఈడీ, ఐటి దాడులు ప్రారంభించింది. గురువారం ఉదయం 10.30 గంటలకు నామినేషన్ ప్రక్రియ ఉంటుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందే ప్రకటించిన విషయం తెలిసిందే. అకస్మాత్తుగా గురువారం ఉదయం 3 గంటల సమయంలో ఐటి అధికారులు సోదలు నిర్వహించేందుకు రావడంతో కాంగ్రెస్ శ్రేణులు పొంగులేటి అభిమానులు తీవ్ర అయోమయానికి గురయ్యారు. ఉదయం ఏడు గంటలకు ప్రాంతాల్లోనే పార్టీ శ్రేణులు ఐటీ దాడులను నిరసిస్తూ శ్రీనివాస్ రెడ్డి నివాసం వద్ద ఆందోళనకు దిగారు. దీంతో ఆ ప్రాంతం జన సంద్రోహంతో ఆందోళన భరితంగా మారింది. ఎట్టకేలకు 10.40 గంటలకు ఐటి అధికారులు శ్రీనివాస్ రెడ్డిని నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్లవలసిందిగా అనుమతించడంతో కాంగ్రెస్ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి. అనంతరం శ్రీనివాస్ రెడ్డి తన అభిమానులతో కలిసి రోటరీ నగర్, ఇందిరానగర్, ఇల్లందు క్రాస్ రోడ్, జడ్పీ సెంటర్ మయూరిసెంటర్, ఫ్లైఓవర్ బ్రిడ్జి కాలవోడ్డు మీదుగా రూరల్ ఎమ్మార్వో కార్యాలయం వద్దకు చేరుకొని తుమ్మల నాగేశ్వరావు తో కలిసి పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ ఐటి అధికారులు తనపై దాడి చేస్తాయని ముందే చెప్పిన విషయాలు గుర్తు చేశారు. బీఆరెఎస్ ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని అందుకే బీజేపీతో కలిసి కాంగ్రెస్ శ్రేనులపై దాడులు నిర్వహిస్తుందని విమర్శించారు. సోదాలకు తాము భయపడేది లేదని తాము ఎలాంటి తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం ఏమాత్రం లేదని ఈ సందర్భంగా పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తదనంతరం ఆరు గ్యారెంటీలు అమలు చేసి ప్రజలందరికీ మరింత చేరువ అవుతుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ కొనసాగిస్తున్న అసమర్ధ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పాలనకు బీజం వేయాలని తద్వారా ఇందిరమ్మ పాలనను సాధించుకోవాలని పొంగులేటి కోరారు. పొంగులేటి వెంట రాయల నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా న్యాయ విజ్ఞాన సదస్సు







భువనగిరి జిల్లా ప్రతినిధి, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): నవంబర్ 9వ తేది జాతీయ న్యాయ సేవల అధికార సంస్థ చట్టం అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకొని కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి మాట్లాడుతూ న్యాయ సేవల సంస్థ చట్టం భారత న్యాయ వ్యవస్థలో ఆవిష్కరణ కావటం న్యాయ వ్యవస్థకే ఒక గొప్ప కీర్తి అని, ఈ చట్టం ద్వారా ప్రజలకు న్యాయ విజ్ఞానం అందించటమే కాకుండా లోక్ ఆదాలత్ ల ద్వారా రాజీ ఆమోద యోగ్యమైన కేసులును త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని, అర్హులైన వారికి న్యాయ సహాయం పొందటానికి వెసులుబాటు కల్పిస్తూ న్యాయ సేవలు అందచేయ బడుతున్నాయని, జిల్లా వ్యాప్తంగా న్యాయ సేవలు విస్తృత పరిచేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంస్థ కార్యదర్శి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె.మురళి మోహన్ మాట్లాడుతూ భారత న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం ప్రతీ భారతీయ పౌరుడికి న్యాయ పరమైన హక్కులు ఉన్నాయని, ఆర్థిక, సామాజిక ఇతర కారణాలచేత న్యాయం పొందలేకుండా ఉన్నవారికి న్యాయ సేవా సంస్థను ఆశ్రయించి న్యాయ పరమైన హక్కుల సాధికారం చేసుకోవచ్చని తెలిపారు. భువనగిరి న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు నాగారం అంజయ్య మాట్లాడుతూ న్యాయవాదులు తమ ప్యానల్ న్యాయవాదులచే అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం, సలహా అందచేస్తున్నామని, రాజ్యాంగం ఆపాదించిన హక్కులు సాధికారతతో పాటు విధులు కూడా ప్రతీ పౌరుడు నిర్వర్తించాలని తెలిపారు. కార్యాక్రమంలో డిసెంబర్ 9న నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ పోస్టర్లను న్యాయమూర్తులు, న్యాయవాదులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కవిత, పబ్లిక్ ప్రాసెక్యూటర్స్, న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పారా లీగల్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్‌కు తరలిన నందివనపర్తి బీఆర్ఎస్ శ్రేణులు





యాచారం, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా గురువారం రోజుయాచారం మండలం నందివనపర్తి గ్రామం నుంచి మాజి సర్పంచ్ రాజు నాయక్, బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు పలు వాహనాల్లో తరలివెళ్లారు. మరోసారి మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమన్నారు. బయలు దేరేముందు బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తునబైక్ ర్యాలీ నిర్వహించారు.

## బాత్ రూమే నివాస గృహం




రాజపేట, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): రాజపేట హరిజనవాడలో దళిత పేద మహిళ సిరిపంగ బాలనర్సమ్మకు కేంద్రప్రభుత్వం స్వచ్ఛ భారత్ నిధుల ద్వారా నిర్మించిన బాత్ రూమే నివాస గృహం అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, గృహాలక్ష్మి, దళితబంధు, అన్ని ఎమ్మెల్యే అనుచరులకు బిఅర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే కానీ ఇలాంటి పేదలకు ఎక్కడ అని బీజేపీ యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి కోయ మధు ప్రభుత్వాన్ని స్థానిక ఎమ్మెల్యేని సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధి కి అమడదూరంలో నిలిపిన అధికార పార్టీకి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం ప్రజలే చెబుతారు అని అన్నారు.

## ఉత్తంకుమార్ రెడ్డి గెలుపుకై కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



నేరేడుచర్ల, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): దిర్శించర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చినందుకు సోనియాగాంధీ రుణం తీసుకునేందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధి పనులు మరియుఆరు గ్యారెంటీ ల గురించి ప్రచారంలో భాగంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలందరూ ప్రచారంలో భాగంగా దిర్శించర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు మోదాల వెంకట సైదులు ఆధ్వర్యంలో కుర్రి శ్రీను, తురక సైదులు, జొన్నల గడ్డ చిన్న సైదులు, తురక వెంకటేశ్వర్లు, జెడ్పిటిసి రాపోలు నరసయ్య, పడిగపాటి సైదిరెడ్డి, నన్నపంగ శ్రీను, పంగా బుచ్చిబాబు, తురక చిన్న వెంకటేశ్వర్లు, పాతకోటి విజయకుమార్, ఎడవెల్లి సైదులు, కుర్రి వెంకన్న, రాపోలు మహేష్, పోకలకారు వినోద్, నక్క శేమ్మిరెడ్డి, మోదాల శ్రీను, స్వామి, బుర్రి శ్రీను, మాగంటి జయమ్మ, షేక్ జలీల్, రాపోలు సురేష్, కోట నాగయ్య, వారాల సైదులు, జొన్నలగడ్డ గాంధీ, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముఖ్యులు అందరు కలిసి ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ దినోత్సవం



ఎబిఎస్ఎఫ్ (అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య) జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ పరకాల, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎబిఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్బంగా పండ్ల పంపిణి ఆర్ఎంవో బాలకృష్ణ చేతుల మీదుగా చేయడం జరిగిందని ఎబిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలియజేసారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఎబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి ఉద్యమాలతో పాటుగా సేవ కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. ఎబిఎస్ఎఫ్ నిరాహారదీక్ష ఫలితంగానే ఇప్పటికి స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొనసాగుతున్నాయని అన్నారు. విద్యార్థి సమస్యల పైన ఎబిఎస్ఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు. అధికారులు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు. ఎబిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు క్రీశే బండి బుచ్చన్న ఆశయాలతో విద్యార్థి ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం రాకేష్, నరేష్, నాగరాజు పాల్గొన్నారు.

## పేదరికం తాళలేక యువకుడు బలవర్మరణం



ముస్తాబాద్, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): రాజన్న సిరిసిల్లా జిల్లా, ముస్తాబాద్ మండలం లోని గూడెం గ్రామానికి చెందిన గద్దల నితిన్, తండ్రి. బాలరాజు, వయస్సు 18 సం.లు అను ఇతను గత కొన్ని రోజుల కిందట మెడ మీద ఐన కంతులు ( గడ్డలు) కాగా ముస్తాబాద్ ఆసుపత్రి లో చికిత్స చేయించగా పూర్తిగా నయం కాలేదని, దానివలన తన కంటిచూపుకూడా సరిగా కండబడటం లేదని బాధపడుతున్నాడు. ఈ నెల 4వ తేదీన తన ఇంటిలో నుండి చెప్పకుండా వెళ్లి తిరిగి రాలేదని, ఈ నెల 8వ తేదీ సాయంత్రం 5 గంటలకు నితిన్ తల్లి వెతుకగా తన ఇంటివెనుక చింతచెట్టుకు ఉరివేసుకొని చనిపోయి నాడని, మృతుడు అర్యోగం బాగాలేక జీవితం పై విరక్తి తో ఆత్మహత్యా చేసుకొని చనిపోయినడని మృతునితండ్రి బాలరాజు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన విచారణచేపటీనట్లు ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపినారు. పేదరికం లో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

# దివ్యాంగులకు అండగా నిలబడతాం



**– ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**

పాలేరు, ప్రతినిధి, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): దివ్యాంగులు తమ సొంత కాళ్లపై నిలబడి ఎవరిపై ఆధారపడకుండా సగౌరవంగా బ్రతికేలా చేసిన ప్రభుత్వం ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే అని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలం, జీళ్ళచెర్వు గ్రామ పరిధి స్టార్ గార్డెన్స్ నందు పాలేరు నియోజకవర్గ దివ్యాంగుల ఆత్మీయ సమావేశానికి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర దివ్యాంగుల చైర్మన్ వాసుదేవ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కందాళ మాట్లాడుతూ పేద ప్రజలు సంతోషంగా ఉండాలని దేశ చరిత్రలో ఎక్కడ లేని





విధంగా పింఛన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా అన్నారు. దివ్యాంగులకు 4016 రూపాయలు అందిస్తున్నారు. బీఆర్ఎస్ మూడవ సారి అధికారంలోకి వస్తె 4000 రూపాయల పెన్షన్లు క్రమంగా పెంచుతూ 6000 రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికలో నియోజకవర్గంలోని వికలాంగులు అందరూ బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపిచ్చారు. ఎవరికి కష్టం వచ్చిన దివ్యాంగులకు అండగా ఉంటానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ, ఎంపీటీసీ అంబల ఉమా శ్రీనివాస్ రావు, మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ అసిఫ్ పాషా, చావా వేణు, మలీదు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి విజయం సాధిస్తుంది

**– పోనుగొడు బిఆర్ఎస్ నాయకులు**

**ఇంటింటి ప్రచారం**

గరిడేపల్లి, అక్టోబర్ 09(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలం పోనుగోడు గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో అపర భగీరథుడు కేసీఆర్ నాయకత్వంలో మూడవసారి అధికారం సాధించాలని మరియు హుజూర్నగర్ ఎమ్మెల్యేగా రెండవసారి శానంపూడి సైదిరెడ్డి నీ అత్యధిక మెజార్టీని గెలిపించాలని, కెసిఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ మరియు హుజూర్నగర్ నియోజకవర్గానికి సైదిరెడ్డి గెలుపు కొరకు చేసిన అభివృద్ధి పనులు ఇంటింటికి ప్రచారము చేశారు. ఈ కార్యక్రమానికి పోనుగోడు గ్రామ సర్పంచ్ జోగు సరోజన పిచ్చిరెడ్డి, జెపిఆర్ ఫౌండేషన్ కోశాధికారి మరియు టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు జోగు అరవింద్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బిల్లా సత్యనారాయణ, నందిపాటి సైదులు, ఎంపిటిసి, రామ్ సైదులు, సుందరి బసవయ్య, సుందరి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు అంజి రైతు



సమన్వయ అధ్యక్షుడు అనంతు చంద్రయ్య, వెంకటేశ్వర్లు, కటికం గోపయ్య, కుర్రివెంకన్న సామ్రాట్ మల్లయ్య, మిడిశనమెట్ల రాంబాబు, వీరప్రసాద్, భూషయ్య, ఉపేందర్, కార్తీక్ సాయి, నందిపాటి సైదులు, ఫకీర్ పిచ్చయ్య, రఫీ మరియు బిఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**– గులాబీమయమైన ఇబ్రహీంపట్నం**

**– బారి సంఖ్యలో హాజరైన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు**

ఇబ్రహీంపట్నం, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం అసెంబ్లీ స్థానానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి గురువారం రోజు నామినేషన్‌ను దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమం కన్నులపండువగా జరిగింది. అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, మంచిరెడ్డి కిషన్ రెడ్డి 30 వేల మంది బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కని విని ఎరుగనిరీతిలో శాస్త్ర గార్డెన్స్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీగా వెల్లారు. 5కిలోమీటర్ల దూరం వరకు ఇసుకేస్తే రాలనంత కార్యకర్తలు తరలిరావడంతో గెలుపు ధీమా వ్యక్తం చేసారు. డప్పు దరువులతో యువత కేరింతలు, బతుకమ్మ, బోనాలతో మహిళా కార్యకర్తలు ఉత్సాహం, ర్యాలీ అనంతరం మంచిరెడ్డి కిషన్ రెడ్డి నామినేషన్ వేసారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల



కృష్ణా రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, మాజి జెడ్పిటిసి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నోముల కృష్ణ గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తధితరులు పాల్గొన్నారు.

# సువిధ యాప్ ను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి**

ములుగు, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): గతంలో ఎన్నికల ప్రచారానికి సమావేశం నిర్వహించాలంటే కాగితంపై రాసి కార్యాలయాల చుట్టూ తిరిగితే అధికారుల అనుమతులు ఇచ్చేవారు. సమయం వృథా అయ్యేది. ప్రస్తుతం ఎన్నికల సంఘం సువిధ యాప్ ను తీసుకొచ్చింది. అధికారుల వద్దకు వెళ్లాల్సిన పనిలేదు. యాప్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే అనుమతులు జారీచేస్తారు. ప్రస్తుతం ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. నామినేషన్ వేయగానే అభ్యర్థులు సభలు, సమావేశాలపై దృష్టి సారిస్తారు. ర్యాలీలతో హోరెత్తిస్తారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం ప్రచార పర్వంలో నిబంధనలు విధించింది. అభ్యర్థులు ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించాలన్నా ముందస్తు అనుమతులు పొందాల్సి ఉంటుంది. దీని కోసం సువిధ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

**ఇలా దరఖాస్తు చేయాలి**

చరవాణిలో గూగుల్ ప్లేస్టోర్ నుంచి సువిధ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. సమావేశం నిర్వహించే వివరాలతో పాటు ఏ విధమైన అనుమతులు కావాలో యాప్లో నమోదు చేయాలి. మీసేవలో చలానా చెల్లించాలి. చలానా రసీదు, సువిధలో నమోదు చేసిన వివరాలు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోఅందజేయాలి. దరఖాస్తు ఎన్నికల అధికారికి చేరిన 48 గంటల్లోగా ఎలాంటి జాప్యం చేయకుండా అనుమతులు జారీ చేస్తారు. ఏదైనా కారణంతో అనుమతుల్లో జాప్యం జరిగితే సంబంధిత



రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చు.

**వీటికి అవసరం**

ప్రచారంలో వినియోగించే కార్లు, ద్విచక్ర వాహనాలు, ఇంటింటి ప్రచారానికి, ప్రజలతో కలిసి ర్యాలీలు నిర్వహిం చేందుకు, సభల నిర్వహణ, సమావేశాలు ఏర్పాటు చేయడానికి, తాత్కాలిక ఎన్ని కల కార్యాలయం ఏర్పాటు చేయడానికి, లౌడ్ స్పీకర్లు, జెండాలు, గోడపత్రికలు, కరపత్రాల , వీడియో ఆడియోల వినియోగం తదితర వాటి కోసం అనుమతులు తీసుకోవాలనీ జిల్లా ఎన్నికల అధికారిణి ఒక గురువారం ప్రకటనలో తెలిపారు.

# గిరిజన జాతిని ఆదుకున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం

**– గిరిజన బాంధవుడు కేసీఆర్**

**– బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బాదావత్ లక్ష్మణ్ నాయక్**

పాలేరు, ప్రతినిధి, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): గిరిజనుల చిరకాల వాంఛ అయిన తండాల గ్రామ పంచాయతీలు చేసి, 6 శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్లు 10% పెంచి, పోడు భూముల పట్టాలు పంపిణీ చేసన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు బాదావత్ లక్ష్మణ్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు, 75 ఏళ్ల స్వాతంత్య భారతదేశంలో గిరిజనులు అభివృద్ధి చెందలేదు, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు అండగా నిలిచి అభివృద్ధి పథంలో నిలిపారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో గిరిజన గురుకులాలు సంఖ్యను పెంచి విద్యార్థులకు అద్భుతమైన విద్యను అందిస్తున్నదని, గిరిజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. గిరిజన జాతికి ఇంత గొప్ప ప్రయోజనం చేకూర్చిన కేసీఆర్ వెంటే తెలంగాణ గిరిజన బిడ్డలు ఉండాలని లక్ష్మణ్ నాయక్ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు గిరిజనులను కేవలం ఓటు బ్యాంక్ గానే చూశాయని, కాంగ్రెస్ బిజెపిలు అమలు కానీ, ఆచరణ లేని హామీలతో ప్రజల ముందుకు వస్తున్నాయని దుయ్యబట్టారు. వారి



పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ట్రైబల్ యూనివర్సిటీ ఇవ్వకుండా కేంద్రంలోని బీజేపీ కాలయాపన చేసి గిరిజనులకు నష్టం చేసిందని, గిరిజనులపై కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు కపట ప్రేమ చూపించిందని స్పష్టం చేశారు. ముమ్మాటికి బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ మాత్రమే గిరిజన జాతిని ముందుకు నడిపిస్తారని తెలుపుతూ యావత్ గిరిజన జాతి మొత్తం బీఆర్ఎస్ వెంటే ఉండాలని కోరారు. ఈ నెల 11వ తేదీన షామీర్ పేట ఎస్ఎన్ఆర్ పుష్పా కన్వెన్షన్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి గిరిజన ఆత్మగౌరవ సభకు గిరిజన ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని లక్ష్మణ్ నాయక్ పిలుపునిచ్చారు.

# సిరిసిల్లా కాంగ్రెస్ అభ్యర్థిగా కేకే మహేందర్ రెడ్డి నామినేషన్

సిరిసిల్ల, నవంబర్ 09(తీన్మార్ న్యూస్?): సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్? పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కేకే మహేందర్ రెడ్డి గురువారం నామీనేషన్? దాఖలు చేశారు. సిరిసిల్ల లో నామీనేషన్? అనంతరం విలేకరులతో మాట్లాడారు. సిరిసిల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురువేస్తానని పేర్కొన్నారు. మందు, డబ్బులు పంచను అని చెబుతున్న మంత్రి కేటీఆర్ సిరిసిల్ల నడి చౌరస్తాలో అమరవీరుల స్థూపం వద్ద ప్రమాణం చేయాలన్నారు. చెప్పేటివి ఒక్కటి చేసేటివి ఒకటి అని విమర్శించారు. రాష్ట్రాన్ని దోచుకోని ప్రజలను ఆన్యాయం చేస్తున్నం న్నారు. సిరిసిల్ల లో బతుకమ్మ చీరల పేరతో కొంత మందినే బతికిస్తున్న రని, కార్మికులను నష్టం చేస్తున్నరన్నారు. ఒకనాడు సిరిసిల్ లో 37 వేల సాంచెలు ఉండేవని ఇప్పుడు 17 వేలు పడి పోయాయన్నారు. బతుకమ్మ చీరలు తప్ప సిరిసిల్ల లో ఏ పని చేయకుండా చేశారన్నారు. అవినీతి ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్? లక్షల



కోట్లతో కట్టి, ప్రజల సొమ్మును దోచుకున్నరని ఆరోపించారు. మేడిగడ్డ ప్రాజెక్ట్? కృంగిపోయిందని, దానిని సమర్థించుకునేందుకు లేని పోని మాయమాటలు చెబుతున్నరన్నారు.

# 9వ, రాష్ట్రస్థాయి క్రీడల సన్నాహక సమావేశం



రాజాపేట, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 9వ రాష్ట్రస్థాయి క్రీడల (బాలుర) నిర్వహణకు సంబంధించిన సన్నాహక సమావేశం గురువారం రోజున తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల రాజపేటలో నిర్వహించారు. ఇట్టి క్రీడలు వచ్చే నెల డిసెంబర్ 9 నుండి 12 వరకు నిర్వహించబడతాయన్నారు. ఈ క్రీడలకు రాజపేట గురుకుల పాఠశాల/ కళాశాల(బాలురు) వేదికగా ఎంపిక చేయబడింది. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని 7 జోన్ లకు సంబంధించిన 1120 మంది విద్యార్థులు ఏడు విభాగాలలో అనగా కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికైట్, క్యారమ్స్ మరియు చెస్ క్రీడల నిర్వహణకు సంబంధించి వివిధ కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీ సభ్యులకు విధులను తెలియజేసారు. ఈ సమావేశంలో యాదాద్రి రీజియన్ ఆర్సిఓ రజని, నల్లగొండ రీజియన్ ఆర్సిఓ హెచ్ అరుణకుమారి, గురుకుల విద్యాలయ సంస్థ స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ జె.రామ్ లక్ష్మణ్, యాదాద్రి భువనగిరి జిల్లా డిసిఓ శ్రీరాం శ్రీనివాస్, జనగామ జిల్లా డిసిఓ కె.శ్రీనివాస రావు, స్టేషన్ ఘనపూర్ ప్రిన్సిపాల్ జి.కాళహస్తి, రాజాపేట ప్రిన్సిపాల్ సి. హెచ్ నరసింహ చారి, జనగాం పి.డి ఎ.కిషన్, రాజాపేట పి.డి వై వెంకటేశ్వర్లు, రాజాపేట పాఠశాల మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ క్రీడల నిర్వహణకు అవకాశం కల్పించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి డాక్టర్ ఈ నవీన్ నికోలస్ కి యాదాద్రి రీజియన్ ఆర్సి.ఓ రజని కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ లో చేరిన మంచాల వీరేశం

రాజాపేట, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): రాజపేట నుండి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మంచాల వీరేశం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను చూసి ఆకర్షితుడై రాజీనామా చేశానని కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు విలువ లేదని కాంగ్రెస్ పార్టీ అంటే కొందరికి ఇంటి పార్టీగా మారిందని ఆయన అన్నారు. గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విలేకరుల సమావేశం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు, బీసీ సెల్ అధ్యక్షులు బెడిదే వీరేశం, మాడిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సట్టు తిరుమలేష్, గుర్రం బాబు, ఎర్రగోకుల జశ్వంత్, సందుల వెంకటేశం, సందుల భాస్కర్ గౌడ్, గుర్రం నర్సింలు, బిల్ల కుదురు రాజు, ఎర్రగోకుల రాజు, గజ్జల రాజు, కారే నవీన్, రాగిరి



బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కు వెల్లువెత్తిన జనాభిమానం

**– అడుగడుగునా డప్పుచప్పుళ్లు, కోలాటాలు, బతుకమ్మలు**

**– స్థంభించిన వనపర్తి రహదారులు**

**– పాలిటెక్నిక్ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు గులాబీమయం**

**– సమర్పించిన వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**





**– రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు**

వనపర్తి టౌన్, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి నా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొలెమోని లక్ష్మయ్య, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ పాల్గొన్నారు.

## సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థిగా కేటీఆర్ నామినేషన్ దాఖలు




సిరిసిల్లా, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్? ఎమ్మెల్యే అభ్యర్థిగా కేటీఆర్? గురువారం నామీనేషన్? దాఖలు చేశారు. ఎలాంటి ర్యాలీ లేకుండా సాధా సీదాగా వచ్చి కేటీఆర్? నామీనేషన్? వేశారు. అంతకు ముందు సిరిసిల్ల పట్టణంలోని నేతన్న విగ్రహం, అంబేద్కర్?, గాంధీ, కొండా లక్ష్మన్? బాపూజీ, సర్ధార్? సర్వాయి పాపన్న విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్?ఎస్? జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మున్సిపల్ ?చైర్?హాపర్సన్? జిందం కళచక్రపాణి, తెలంగాణ ఉద్యమకారుడు బాలయ్య, వీర్నపల్లి జడ్పీటీసీ గుగులోత్? కళావతి, తదితరులు పాల్గొన్నారు.

## చిరుమర్తి లింగయ్య గేలుపుకై ప్రార్ధనలు



రామన్నపేట, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): పట్టణం మైనార్టీ నాయకులు నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య భారీ మెజార్టీతో గెలవాలని విజయ సూచిక గా ఇమామీ జామియా కట్టి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు తెలంగాణ ఉద్యమ నేత ఎస్కే చంద్, కోప్షన్ సభ్యుడు అమెర్, మైనారిటీ నాయకులు అస్లాం బేగ్, ఇనాయతుల్లా బేగ్, ఎండి అన్వర్, ఎండి మన్సూర్ అలీ అమ్జాద్, మహమ్మద్ తబ్రేజ్ ముసెబ్, రెహాన్, అమెర్, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన




పెబ్బేరు, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు పట్టణంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ అధికారుల సమక్షంలో నేటి సమాజంలో జరుగుతున్న ఆన్లైన్ డిజిటల్ చెల్లింపులు జరుగుతున్న మోసాలు, సైబర్ నేరాలపై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్ రెడ్డి ఆర్బిఐ అధికారులు, శివకుమార్ రెడ్డి, అరవింద్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య నామినేషన్

- ఇష్టదైవమైన చెర్వుగట్టు లింగన్న పూజలు
- ఆశీర్వాదంతో, నకిరేకల్ లో సర్వమత ప్రార్ధనలు
- విజయోత్సవ ర్యాలీని తలపించిన చిరుమర్తి నామినేషన్
- హాజరైన జిల్లా ముఖ్య నేతలు
- వేలాదిగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు
- జై తెలంగాణ, జై కేసీఆర్ నినాదాలతో దద్దరిల్లిన నకిరేకల్









నకిరేకల్ ప్రతినిధి, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): నకిరేకల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చిరుమర్తి లింగయ్య నామినేషన్ దాఖలు చేశారు. మొదటగా వారి ఇష్ట దైవమైన చేరుగట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిమానులు, కార్యకర్తలు ర్యాలీగా నకిరేకల్ కి చేరుకున్నారు. అనంతరం ప్రజల ఆశీర్వాదం తో సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. ఆనంతరం ర్యాలీ లో నాయకులు, కార్యకర్తలు ఆట పాటలతో, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. అభిమానుల ఉత్సాహంతో రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుని నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగులు లింగయ్య యాదవ్, గొర్రెల మేకల కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లిఖార్జున్ రెడ్డి, ఎంపీపీ లు, జెడ్పీటీసీ లు, సర్పంచులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన ఆపద్బాంధవుడి నామినేషన్

- వేలాది గా తరలివచ్చిన నకిరేకల్ ప్రజానీకం
- కాంగ్రెస్ కంచుకోటలో నూతన ఉత్సాహం
- నకిరేకల్ లో పండుగ వాతావరణం
- జోష్ లో కాంగ్రెస్ క్యాడర్
- హాజరైన జిల్లా ముఖ్య నేతలు









నకిరేకల్ ప్రతినిధి, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): పట్టణంలో వేముల వీరేశం నామినేషన్ ర్యాలీ ఉత్సవాన్ని తలిపించింది. వాడవాడల నుంచి స్వచ్ఛందంగా వేలాదిమంది యువకులు, మహిళలు, సబ్బండ వర్గాల వారు ఈ ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చారు. తమ నాయకున్ని గెలిపించు కుంటామని నినదించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి, దైద రవిందర్, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున హాజరుఅయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీపీలు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే కాంగ్రెస్ దాడులు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ నేతలు ఓటమి భయంతోనే బిఆర్ఎస్ కార్యకర్తల పై రాళ్ళ దాడి చేసారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం లో మంచిరెడ్డి కిషన్ రెడ్డి నామినేషన్ ప్రచారంలో బాగంగా కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ కార్యకర్తల పై దాడి చెయ్యడం తో గాయపడిన కార్యకర్తలను మంచి రెడ్డి కిషన్ రెడ్డి పరామర్శించారు. అధైర్యపడవద్దు అని అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. దాడి చేసిన నింధితులపై పోలీస్ లు చర్యలు తీసుకోవలని ఎన్నికల కమీషన్ కి ఫిర్యాదు చేస్తానని అన్నారు.

## బిర్లా ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు గడ్డం సిద్ధులు



ఆలేరు టౌన్, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ ఆలేరు మండల పార్టీ ఉపాధ్యక్షులు, సామాజిక కార్యకర్త గడ్డం సిద్ధులు గురువారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా బిర్లా ఐలయ్య గడ్డం సిద్ధులును పార్టీలోకి ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధులు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీర్ల ఐలయ్యను 50 వేల మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్, యాదగిరిగుట్ట ఎంపీపీ శ్రీశైలం, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు, గాదె సోమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొలనుపాక గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజయేందర్ రెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బండ వీర మల్లయ్య, మామిడాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత



- సర్పంచ్ నవ్య శోభన్ బాబు

ఆలేర్ టౌన్, నవంబర్ 09(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఉడుగుల వరుణ్ తేజ్ మరియు చౌడబోయిన పోశయ్య చౌడబోయిన అంజయ్య కుటుంబ సభ్యులనుపరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూపాయలు రూ.5000/- చొప్పున మొత్తం రూ.15000/- రూపాయలు గ్రామ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌడబోయిన మల్లేష్, కనకయ్య, ఆంజనేయులు, పరుశరాములు, ఐలయ్య, ముకుందం, నరసయ్య, కర్ణాకర్, స్వామి, వడ్ల మధు, మహేందర్, గిరబోయిన కనకయ్య, ఉడుగుల శ్రీనివాస్, లక్ష్మి, సబిత, తదితరులు పాల్గొన్నారు.

# నా గెలుపు వనపర్తి ప్రజల గెలుపు

- నా గెలుపు వనపర్తి రైతన్నల గెలుపు
- నా గెలుపు వేలాది విద్యార్థిని, విద్యార్థుల గెలుపు
- వాళ్ల భవిష్యత్ కోసమే అనేక ఉన్నత విద్యా సంస్థలు తీసుకువచ్చాను
- వాళ్ల భవిష్యత్ కోసమే గురుకుల పాఠశాలలు తీసుకువచ్చాను
- ఈ తరం భవిష్యత్ కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను





వనపర్తి టౌన్, నవంబర్ 09 (తీన్మార్ న్యూస్): వనపర్తి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం రాజీవ్ చౌక్ లో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నా గెలుపు వనపర్తి ప్రజల గెలుపు. నా గెలుపు వనపర్తి రైతన్నల గెలుపు. నా గెలుపు యువతీ, యువకుల గెలుపు.నా గెలుపు వేలాది విద్యార్థిని, విద్యార్థుల గెలుపు, వాళ్ల భవిష్యత్ కోసమే అనేక ఉన్నత విద్యా సంస్థలు తీసుకువచ్చాను, వాళ్ల భవిష్యత్ కోసమే గురుకుల పాఠశాలలు తీసుకువచ్చాను, ఈ తరం భవిష్యత్ కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. నేను చేసిన పనులు గమనించి నిర్ణయం తీసుకోండి, మీరు, మీ బంధువులకు వివరించి కారు గుర్తుకు ఓటేయ్యమని చెప్పండి. జాకీలు పెట్టి లేపినా కాంగ్రెస్ లేవదు, 40 ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి సేవచేసిన చిన్నారెడ్డి పనికి రాలేదు . 40 దినాల కింద చేరి పైసలిచ్చిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని చేసింది. వనపర్తి నుండి గెలిచి వ్యవసాయ శాఖ మంత్రిగా 80 వేల మందికి రైతుబంధు ఇస్తున్నాను. 24 గంటల కరంటు ఇప్పిస్తున్నాను. 40 వేల మంది ఆసరా ఫించన్లు వస్తున్నాయి.

రాష్ట్రంలోనే అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు తీసుకువచ్చిన నియోజకవర్గం వనపర్తి. రోడ్ల విస్తరణను చేపట్టి వనపర్తిని సుందరంగా తీర్చిదిద్దాం. నాగర్ కర్నూలు పార్లమెంటులో ఏడింటికి ఐదుగురు కాంగ్రెస్ అభ్యర్థులు బీఆర్ఎస్ నుండి వెళ్లినవారే, బీఆర్ఎస్ పార్టీ బీఫారం మీద గెలుపొందిన పదవికి రాజీనామా చేయనోళ్లు అడ్డం పొడుగు మాట్లాడుతున్నారు. ప్రజలు అవకాశమిస్తే ఎవరైనా ఎమ్మెల్యే కావచ్చు, కానీ కనీసమైన అర్హత ప్రజలు చూస్తారు. సురవరం ప్రతాపరెడ్డి వంటి మహనీయుని తర్వాత ఉన్నత విద్యావంతులను ఎన్నుకున్న నియోజకవర్గం వనపర్తి. బట్టకాల్చి మీదేసే వాళ్లు చాలా మంది ఉన్నారు, నాకంటే ఎక్కువ ఏం పని చేస్తారో చెప్పే వాళ్లను ప్రజలు పరిగణనలోకి తీసుకుంటారు. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాను. మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి మీ కళ్ల ముందు పెడతా, వనపర్తిని రాష్ట్రంలో అగ్రశ్రేణి నియోజకవర్గాల్లో ఒకటిగా నిలబెట్టాను. పార్టీలకు అతీతంగా సమస్యల గురించి మెసేజ్ చేసిన వారికి, కలిసిన వారికి పనిచేసి పెట్టాను. నేను చేసిన పనులు ఇతర పార్టీల వారిని అడిగినా చెబుతారు అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

# పడిపోతున్న పత్తి ధర

పెద్దేముల్:ధర పెరుగుతుందన్న ఆశతో రైతులు నెలల తరబడి ఇళ్లలోనే పత్తి పంటను నిల్వ చేసి ఎదురు చూస్తున్నారు. ధరలు మాత్రం వారి ఆశలను నీరుగారుస్తున్నాయి. జిన్నింగ్ మిల్లుల నుంచి డిమాండ్ లేనందున మిల్లులు రెండు నెలల క్రితంతో పోలిస్తే రైతులకు చెల్లించే ధరను క్వింటాలుకు రూ.9 వేల నుంచి రూ.7,900కి తగ్గించాయి. పత్తి పంటకు ఈ ఏడాది క్వింటాలుకు రూ.6,300 చొప్పున మద్దతు ధరను కేంద్రం నిర్ణయించింది.ఎధ్యలో ధర అమాంతం పడిపోయింది. రూ.7,200 నుంచి రూ.7,300 మధ్యన పలికింది. 15 రోజుల పాటు ఇదే ధర కొనసాగింది. సంక్రాంతి తర్వాత ధర పెరగడం మొదలైంది. రూ.7,400 నుంచి రూ.7950 మధ్యన ధర పలుకుతోంది. పత్తి పంటను సాగు చేసిన కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఇంకా ధర పెరుగుతుందేమోనన్న ఆశతో రైతులు మార్కెట్‌కు తీసుకురావడం లేదు. 70 శాతం పంట ఇంకా రైతుల ఇళ్లలోనే నిల్వ ఉంది. పెట్టిన పెట్టుబడులు వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఆందోళన చెందుతున్నారు. సీజన్ మొదట్లో క్వింటాలుకు రూ.9,300 ధర పలికింది. ఈ ధర సుమారు 20 రోజుల పాటు కొనసాగింది.లిడిసెంబరు మధ్యలో ధర అమాంతం పడిపోయింది. రూ.7,200 నుంచి రూ.7,300 మధ్యన పలికింది. 15 రోజుల పాటు ఇదే ధర కొనసాగింది. సంక్రాంతి తర్వాత ధర పెరగడం మొదలైంది. రూ.7,400 నుంచి రూ.7950 మధ్యన ధర పలుకుతోంది. పత్తి పంటను సాగు చేసిన కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది.

## పంచాయతీలకు
# రూ. 33 కోట్లు మంజూరు

ఆదిలాబాద్ :గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులు, మురుగు కాలువలు మెరుగుపడనున్నాయి. ఉపాధిహామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.33.08 కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పల్లె ప్రగతి, 15వ ఆర్థిక సంఘం నిధులు సరిపోక ఇబ్బందుల్లో ఉన్న పాలకవర్గాలకు తాజాగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడం కొంత ఊరటనిచ్చింది. గతేడాది ఇదే పథకం కింద రూ.30 కోట్లకు సంబంధించి పనులు చేయగా రూ.18 కోట్ల బిల్లులు మాత్రమే చెల్లించారు. మరో రూ.12 కోట్లు రావాల్సి ఉంది. వడ్డీకి అప్పులు తెచ్చి పనులు చేసిన సర్పంచులు ఈ విషయంలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో మురుగు కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం నిమిత్తం ఏటా మెటీరియల్ కాంపోనెంట్ నిధులను విడుదల చేస్తారు. కూలీల చెల్లింపులకు 40 శాతం, నిర్మాణ సామగ్రి వాటా కింద 60 శాతం నిధులను ఆయా పంచాయతీలకు కేటాయిస్తారు. సాధారణంగా ఈ పనులను స్థానిక ఎమ్మెల్యేల సూచనతో కలెక్టర్ ఛైర్మన్‌గా ఉన్న కమిటీ ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతారు. మొదటి విడత కింద 179 పనులకు రూ.13.78 కోట్లు, రెండో విడత కింద 266 పనులకు రూ.20.30, మొత్తం 445 పనులకు గాను రూ.33.08 కోట్లు మంజూరయ్యాయి. పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్లు పనులను పర్యవేక్షించనున్నారు. పంచాయతీ పాలకవర్గం తీర్మానాన్ని అనుసరించి ఎక్కడ సీసీ రోడ్డు, మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలో నిర్ణయించనున్నారు. నామినేషన్ పద్ధతిన పాలకవర్గం సూచించిన వ్యక్తి పనులు చేస్తే.. సర్పంచి పేరిట



బిల్లులు విడుదలవుతాయి. గతంలో గడువు తక్కువగా ఉందని హడావుడిగా పనులు పూర్తి చేయడంతో కొన్నిచోట్ల నాణ్యత లోపించింది. ఆర్థిక సంవత్సరం ముగియడానికి రెండు నెలలే సమయం ఉండటంతో ఈలోగా పనులు చేయాలి. లేకపోతే నిధులు వెనక్కిమళ్లే ప్రమాదముంది. దీంతో త్వరగా తీర్మానం పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నారు. జిల్లాలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి రెండు విడతలుగా రూ.33.08 కోట్లు మంజూరయ్యాయి. రెండో విడత కింద మంజూరైన రూ.20.30 కోట్లకు సంబంధించి పాలనాధికారి ఆమోదం తీసుకోవాల్సి ఉంది. మార్చి 25 లోగా పనులను పూర్తి చేయాలి. తర్వాత ఎంబీ రికార్డు తయారు చేసేందుకు అవకాశం ఉంటుంది. పనులు చేయకపోతే నిధులు వెనక్కి వెళ్లిపోతాయి.

# కొనుగోలు కేంద్రం లేక రైతుల అవస్థలు

కొల్లాపూర్:జిల్లాలోని కృష్ణాతీరం తదితర ప్రాంతాల్లో ఈసారి సీజన్‌లో విస్తారంగా మిర్చి పంటలను సాగు చేశారు. కానీ ప్రభుత్వపరంగా మార్కెట్ లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. దిగుబడి బాగానే ఉన్నా.. పంటల సాగుకు పెట్టుబడులు కూడా ఎక్కువయ్యాయని రైతులు పేర్కొన్నారు. మార్కెట్‌యార్డులో మిర్చిపంటలు కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 7 వేల ఎకరాలకుపైగా మిరప పంటను సాగు జరగగా కొల్లాపూర్ ప్రాంతంలో 250 ఎకరాల్లో మిర్చిపంటలు సాగు చేశారు. తీరప్రాంతాలైన సోమశిల, అమరగిరి, జటప్రోల్, కొప్పునూర్, తదితర గ్రామాలు, పదర, తెల్కపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలతో పాటు ఈ మిర్చి పంటలను సాగు చేయడం జరిగింది. ఎకరానికి రూ.60వేల దాకా వ్యయమైంది. దిగుబడి కూడా 13 నుంచి 15 టన్నుల వరకు వచ్చింది. ప్రైవేట్ మార్కె ట్‌లో కిలో రూ.350 దాకా మిర్చి ధర పలుకుతోంది.

తాముపంటలసాగు చేసి మిర్చి విక్రయించడానికి వెళ్తే కిలో కిలో రూ.200 కూడా రావడం లేదని సోమశిలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగునీళ్లకు కూడా ఇబ్బంది పడ్డామని అధిక వ్యయంతో శ్రీశైలం తిరుగుజలాలు, బోరు నీటిని పైపుల ద్వారా పొలాలకు పారించుకున్నామన్నారు. ప్రైవేట్ మార్కెట్లో మాత్రం తక్కువ ధర అడగడంతో నష్టం వచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. అధికారుల సూచనలతో పంటల మార్పిడి చేసుకొని వాణిజ్యపంటలు సాగు చేసినా గిట్టుబాటు ధర రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వ మార్కెట్లలో మిర్చిపంటలను కొనుగోలు చేయాలని కోరారు. నిల్వ ఉంచడంతో బరువు తగ్గి తరుగు సమస్య తలెత్తే అవకాశం ఉందన్నారు.



ఉద్యానశాఖ అధికారి లక్ష్మణ్ స్పందిస్తూ జిల్లా అధికారుల దృష్టికి మిర్చిపంట రైతుల సమస్యలను తీసుకెళ్తామన్నారు. మిర్చి దిగుబడి బాగానే వచ్చినా.. ఆశించిన ధర రావడం లేదు. సమీపంలోని నాగర్‌కర్నూల్ మార్కెట్ యార్డులో కూడా కొనుగోలు చేయడం లేదు. దీంతో 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్‌కు తీసుకెళ్లాల్సి వస్తోంది. కిరాయి రూ. 10వేలకు పైగా ఖర్చవుతోంది. అక్కడ వేచి ఉంటే మరింత ఖర్చు పెరుగుతోంది. పంట అమ్మితే పెరిగిన ధరలతో ఖర్చులు కూడా మిగిలే పరిస్థితులు లేవు. విక్రయించుకోవడానికి స్థానికంగా మార్కెట్ లేదు.ప్రభుత్వపరంగా మిర్చిపంటలు కొనుగోలు చేయాలి. నాకున్న మూడు ఎకరాల్లో మిర్చిపంట సాగు చేశాను. ఎకరాకు 6 నుంచి 7 క్వింటాళ్ల దాకా దిగుబడి వచ్చింది. ఎకరాకు రూ.60 వేల దాకా ఖర్చు పెట్టా. కానీ క్వింటా రూ.2,000 కూడా రావడం లేదు. మిర్చి పంట దిగుబడి చూసి సంతోషించినా గిట్టుబాటు లేక నష్టాలపా లవుతున్నాం. అధికారులు స్పందించి ప్రభుత్వపరంగా కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి.

# ఏడేళ్లుగా పనిచేయని ఎత్తిపోతలు



మక్తల్: నీటి వనరులు ఉన్నా వర్షాధార పంటలు సాగు చేసుకొని నష్టపోతున్నామని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎత్తిపోతల పథకాల ఆవిర్భావం నుంచి ఐడీసీ ద్వారా ప్రభుత్వమే నడిపించేది. 2010లో అప్పటి ప్రభుత్వం రైతులకు నిర్వహణ బాధ్యత అప్పగించింది. ఐదేళ్లపాటు రైతులు సంఘాలుగా ఏర్పడి నడిపించారు. కాల్వల పూడికతీత పనుల మరమ్మతులకు రూ.లక్షలు వెచ్చించడం శక్తికి మించిన భారం కావడంతో 2015 నుంచి ఎత్తిపోతలు మూతపడ్డాయి. పస్పుల, ముస్లాయిపల్లి, ఎత్తిపోతల పథకాల కింద 5,300ల ఎకరాలకు సాగునీరందటం లేదు. ఐడీసీ ద్వారా నిర్వహించే ఎత్తిపోతల పథకాలను ఆయకట్టు రైతులు ఒక్కో ఎత్తిపోతలకు సంబంధించి సంఘంగా ఏర్పడి పంట కాలానికి రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు వసూలు చేసి 2015 వరకు ప్రయివేటు లష్కర్లను నియమించుకొని నడిపించారు. కాల్వలు పూడిక తీయక, పంప్‌ల మరమ్మతుకు రూ.లక్షల్లో వెచ్చించడం శక్తికి మించిన భారం అయ్యింది. ఎత్తిపోతలు నడుపుకోలేని పరిస్థితి ఏర్పడింది. 2015 తర్వాత అవి మూతపడ్డాయి. ముస్లాయిపల్లి 2 ఎత్తిపోతల కింద 1600ల ఎకరాల ఆయకట్టు ఉండగా ఒక పంప్ మాత్రమే నడుపుకొని 600ల ఎకరాలకు సాగునీరందిస్తున్నారు. పస్పుల ఎత్తిపోతల కింద 3500ల ఎకరాలు, ముస్లాయిపల్లి 1 కింద 800ల ఎకరాలు, ముస్లాయిపల్లి 2 కింద వెయ్యి ఎకరాల ఆయకట్టు ఉంది. మొత్తం 5300ల ఎకరాలకు సాగునీరందటం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో లిఫ్టు మరమ్మతులు చేయకపోవడంతో పొలాలకు సాగు నీరందటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటిపారుదల శాఖ పరిధిలోకి ఈ పథకాలు వచ్చినందున ఆ శాఖ అధికారులు మూతపడ్డ లిఫ్టులు ప్రారంభించి ఆయకట్టుకు నీరందించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై నీటిపారుదల శాఖ అధికారులను వివరణ కోరగా లిఫ్టుల మరమ్మతులకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. చివరి ఆయకట్టు వరకు నీరందించాలి : ముస్లాయిపల్లి 1 లిఫ్ట్ కింద 800ల ఎకరాలకు సాగునీరందక చిన్నపాటి రైతుల భూములు బీడు భూములుగా మారి రైతులు వలసబాట పడుతున్నారు. లిఫ్ట్ కింద నాకు ఐదెకరాల భూమి ఉంది. వర్షాధార పంటలు వేసుకొని ఒక యేటా పండితే మరో యేటా పండక నష్టపోతున్నాను. ఎత్తిపోతలు నడిపించి చివరి ఆయకట్టు వరకు సాగునీరందించాలి. పస్పుల లిఫ్ట్ కింద సాగునీరందక వర్షాధార పంటలు సాగు చేశాను. దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడంతో పెట్టుబడులు సైతం అందక అప్పులు పెరిగిపోయాయి. నాకున్న ఐదెకరాల్లో ప్రతి ఏటా వర్షాధార పంటలు సాగు చేస్తున్నాను. సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి లిఫ్ట్‌లకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి.

# స్త్రీనిధి రుణాల్లో చేతివాటం..



ఆదిలాబాద్: మహిళలకు ఆర్థిక పరిపుష్టిని కల్పించేందుకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను ఏర్పాటుచేసి ప్రోత్సహిస్తోంది. తక్కువ వడ్డీకి రుణాలను అందిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా స్త్రీనిధిని ఏర్పాటు చేశారు. సంఘ సభ్యుల్లో చాలామంది నిరక్షరాస్యులు, బీడీ కార్మికులు కావడంతో.. క్షేత్రస్థాయిలో కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంఘాలు, పథక అధికారులకు మధ్య వారధిగా రిసోర్స్‌పర్సన్లు (ఆర్పీలు) వ్యవహరిస్తుంటారు. సంఘ సభ్యులతో ప్రతినెలా సమావేశాలు నిర్వహించడం, తీసుకున్న రుణాలు, చెల్లింపులు తదితర అంశాలపై చర్చించడం వీరి ముఖ్య విధి. కానీ కొందరు ఆర్పీలు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. సమావేశాలకు హాజరుకావడం లేదు. రసీదుల చెల్లింపు చాలావరకు కనిపించడం లేదు. సభ్యులు చెల్లించిన కిస్తీలను సకాలంలో బ్యాంకులకు చెల్లించకుండా తమ అవసరాలకు వాడుకుంటున్నారు. బ్యాంకు నుంచి రుణం పొందాలన్నా ఎంతోకొంత చెల్లించక తప్పదనే పరిస్థితిని కల్పించారు. దీంతో చాలామంది సభ్యులు స్త్రీనిధి రుణాలపై పెద్దగా ఆసక్తిని చూపడం లేదని తెలుస్తోంది. కొద్దిరోజుల కిందట నిర్మల్ పట్టణంలోని ఓ బ్యాంకు పరిధిలో స్వయం సహాయక సంఘాల కోసం రూ.30 లక్షలకు పైగా రుణాలు మంజూరుచేశారు. అయితే సభ్యులు తిరిగి చెల్లించినా బ్యాంకులో జమకాలేదు. బ్యాంకు సిబ్బంది విచారణ జరిపితే ఆర్పీలే తమ అవసరాలకు వాడుకున్నారనే విషయం బయటపడింది. దీంతో పథక అధికారులను సంప్రదించారు. ఎవరెవరికి మంజూరుచేశారు, ఎంత మొత్తం ఇచ్చారనే వివరాలను ఆరా తీశారు. సంబంధిత ఆర్పీలపై ఒత్తిడి పెంచడంతో.. కొంత గడువు తీసుకొని దాదాపు మెజార్టీ స్థాయి డబ్బులు బ్యాంకుకు చెల్లించినట్లు సమాచారం. ఈ విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారని తెలుస్తోంది. స్త్రీనిధి రుణం తీసుకునే సంఘాలు ముందుగా తీర్మానం చేసి అందరూ సంతకాలు చేయాలి. వీటి సాయంతో సంఘ అధ్యక్షురాలు, ఆర్పీ రుణం కోసం బ్యాంకు సిబ్బందిని సంప్రదిస్తారు. అన్నింటినీ నిర్ధారణ చేసుకున్నాక.. అది మంజూరవుతుంది. దీన్ని సంఘం మొత్తం వినియోగించుకుంటారు. తిరిగి ప్రతినెలా క్రమం తప్పకుండా చెల్లించాల్సిన బాధ్యత సభ్యులందరిదీ. అయితే సభ్యులకు తెలియకుండా, వారి సంతకాలు, వేలిముద్రలు దుర్వినియోగం చేస్తూ రుణాలను పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నిర్మల్ పట్టణం

నాయిడివాడ ప్రాంతానికి చెందిన ఓ మహిళ స్వయం సహాయక సంఘ సభ్యురాలు. సోలార్ విద్యుత్తును ప్రోత్సహించేందుకు సంఘ సభ్యులకు రూ.లక్ష రుణం మంజూరు చేస్తున్నారు. దీంతో ఈమె కూడా రుణం కోసం సంబంధిత అధికారులను సంప్రదించారు. ఆమె పేరిట రూ.లక్ష రుణం ఇదివరకే తీసుకున్నారని, కొత్తగా మంజూరుకాదని చెప్పడంతో.. అవాక్కయ్యారు. తనకు తెలియకుండా, తన పేరిట రుణం ఎలా మంజూరైందో తెలియక బిక్కమొహం వేశారు. మెప్మా పరిధిలో జరుగుతున్న తతంగానికి ఇది అద్దం పడుతోంది. సంఘ సభ్యురాలికి కనీస సమాచారం లేకుండా, ఆమె ప్రమేయం లేకుండా ఏకంగా రూ.లక్ష రుణం ఎలా మంజూరైందన్నది అధికారులకే తెలియాలి.

# ఒక్క రూపాయి దాటితే రూ.25 వేలు భారం!



కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే వారికి ఊరట కల్పిస్తూ ప్రభుత్వం పన్ను రాయితీ పరిమితిని రూ.7 లక్షలకు పెంచింది. అంటే సెక్షన్ 87ఏ కింద వచ్చే ప్రయోజనాన్ని రూ.12,500 నుంచి రూ.25,000 వేలకు పెంచింది. ఇది రూ.7 లక్షల లోపు వార్షిక ఆదాయం పొందే మధ్య తరగతి వేతన జీవులకు ఆకర్షణీయమే. అయితే, అంతకంటే ఎక్కువ ఆదాయం ఉన్న వారికి ఇది ప్రయోజనకరమేనా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రూ.7 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారిలో పాత లేదా కొత్త పన్ను విధానాల్లో ఏది ప్రయోజనకరంగా ఉంటుందనే చర్చ మొదలైంది. పన్ను, పెట్టుబడి నిపుణుల అభిప్రాయం ప్రకారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆదాయపు పన్ను శ్లాబులను సరళీకృతం చేసేందుకు సెక్షన్ 87ఏ ప్రయోజనాన్ని పెంచారు. ఇంతకు ముందు ఈ సెక్షన్ కింద రూ.5 లక్షల వరకు ప్రయోజనం ఉండేది. తాజాగా రూ.7 లక్షలకు పెంచారు. అంటే, రూ.7 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు పన్ను రాయితీని పొందడం ద్వారా పన్ను చెల్లింపుల నుంచి పూర్తి మినహాయింపు పొందొచ్చు. అయితే రూ.7 లక్షలకు మించి ఒక్క రూపాయి ఆదాయం ఎక్కువగా ఉన్నా(రూ.3 లక్షల కంటే ఎక్కువ ఉన్న ఆదాయంపై) పన్ను చెల్లించాల్సి ఉంటుంది. వీరికి సెక్షన్ 87ఏ ప్రయోజనం వర్తించదు. వార్షిక ఆదాయం రూ. 7 లక్షల పైన ఉంది కాబట్టి సెక్షన్ 87ఏ కిందకి వచ్చే రిబేట్ లభించదు. దీంతో రూ. 3,00,001 నుంచి పన్ను చెల్లించాల్సి వస్తుంది. అంటే ఆదాయంలో రూ.1 పెరిగినా రూ.25 వేలు పన్ను రూపంలో చెల్లించాలి.

# సమీర్ శర్మకు ఆర్థిక సవాళ్లు

విజయవాడ, : వీడ్కోలు సభలో ఏం మాట్లాడతారు..? రిటైరయ్యే అధికారిని పొగడ్తల్లో ముంచెత్తుతారు. వచ్చే అధికారి నైపుణ్యాన్ని ప్రస్తావిస్తారు. కానీ.. ఆ వీడ్కోలు సభలో రాష్ట్రంలోని బర్నింగ్ టాపిక్కే చర్చకు వచ్చింది. రామేశ్వరం వెళ్లినా.. తప్పలేదన్నట్టుగా ఆ అంశంపై మాట్లాడేశారు. ఇదే ఇప్పుడు ఏపీ సచివాలయవర్గాల్లో చర్చగా మారింది. ఇంతకీ ఏంటా టాపిక్కు..?కొంతకాలంగా ఏపీ అనే మాట వినపడితే చాలు.. రాజకీయ, అధికార వర్గాల్లో ఆర్థిక కష్టాల గురించే ప్రధానంగా చర్చకు వస్తోంది. విషయం ఏదైనా.. ఇదో రెగ్యులర్ టాపిక్‌గా మారిపోయింది. చివరికి అధికారుల వీడ్కోలు సభల్లో రాష్ట్ర ఆర్థిక కష్టాలే ప్రస్తావనకు వస్తున్నాయి. సీఎస్‌గా పదవి విరమణ చేసిన ఆదిత్యనాథ్ దాస్‌కు వీడ్కోలు పలికేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు.. సచివాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదిత్యనాథ్ దాస్ చేసిన సేవలను.. ఆయనతో కలిసి పనిచేసినప్పటి అనుభవాలను గుర్తు చేసుకున్నారు కొందరు. కానీ.. వీడ్కోలు సభలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పైనా ఆసక్తికరమైన ప్రస్తావన వచ్చింది.ఆదిత్యనాథ్ దాస్ సేవలను గుర్తు చేసుకుంటూనే.. ఓ ఐఏఎస్ అధికారి చేసిన కామెంట్ ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అద్దం పట్టేలా ఉందనే చర్చ జరుగుతోంది. వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఆసీనియర్ ఐఏఎస్.. సచివాలయం లో పరిస్థితులను వివరించారు. చిన్న చిన్న ఇబ్బందులను కూడా సీఎస్ పరిగణనలోకి తీసుకుని.. పరిష్కరించేవారని చెప్పారు. ఇటీవల సచివాలయంలోని చాలా మంది మంత్రులు.. ఉన్నతాధికారుల ఛాంబ ర్లలో ఏసీలు పనిచేయలేదని చెబుతూనే.. అక్కడితో ఆగకుండా దీనికి కారణం ఆర్థికశాఖే అని చిన్నపాటి సెటైర్ వేశారు. ఆ ఐఏఎస్ ఏదో అలా చెప్పారులే అని అంతా అనుకుంటున్న తరుణంలోనే.. ఆదిత్యనా థ్ దాస్ మరో బాణం విసిరారు. కొత్త సీఎస్ సమీర్ శర్మకు ఆర్థిక వనరుల సమీకరణే ప్రధాన సవాల్‌గా కుండబద్దలు కొట్టేశారు. మీకు సాయం చేయడానికి ఆర్థికశాఖ ఉన్నతాధికారి రా రావత్ ఉన్నారని కొంత ధైర్యం చెప్పారు. ఈ రెండు అంశాలూ సాధారణ ప్రస్తావనల్లా అనిపిస్తోన్నప్పటికీ ప్రస్తుతం సచివాలయవర్గాల్లో పెద్దగా చర్చగా మారిపోయాయి.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో.. ఇద్దరూ చక్కగా చెప్పేశారని చెవులు కొరుక్కుంటున్నారు. పైగా ఆదిత్య నాథ్ దాస్ .. సీనియర్ అధికారి రావత్ పేరును ప్రస్తావించడంపై చర్చ మరింత వేడెక్కుతోంది. వివిధ శాఖలకు చెందిన చాలామంది ఉన్నతాధికారులతోపాటు ఆర్థికశాఖఅధికారులు..రావత్,మరో ఆఫీసర్ సత్యనారాయణల మీద గుర్రుగాఉన్నారు. తాముపంపిన ఎన్నో ప్రతి పాదనలను తొక్కి పెట్టేస్తున్నారని.. చిన్న పనులు కూడా జరగకుండా అడ్డుపడుతున్నారని అసహనంతో ఉన్నారట. ఇప్పుడు వీడ్కోలు సభే సరైన సమయం అనుకున్నారో ఏమో.. ఓ ఐఏఎస్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మాజీ సీఎస్ ఏకంగా రావత్ పేరు ప్రస్తావించారు. దీంతో అసలు కార్యక్రమంపై చర్చ పక్కకుపోయింది. ఏపీ డబ్బుల కష్టాలే సచివాలయాల వర్గాల్లో బర్నింగ్ టాపిక్‌గా మారిపోయింది

# జిల్లా రైతులకు యూరియా కరువు..!



వైరా, : యాసంగి వరి సాగు జిల్లా రైతులకు భారంగా మారుతోంది. యూరియా కొరతతో జిల్లా రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పక్షంరోజులుగా యూరియా కొరతతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. జిల్లాలో యాసంగికి అవసరమైన యూరియా కోటాకు సంబంధించి ఇప్పటివరకు సగం ఎరువు కూడా రైతులకు సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు ఎలాగైనా యూరియా సరఫరా చేయాలని కొంతమంది డీలర్లు అనేక ప్రయత్నాల ద్వారా కొంత యూరియాను తీసుకొచ్చినా అందుకోసం అయిన అదనపు ఖర్చును కలిపి రైతులకు యూరియాను ఎక్కువ ధరలకు విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు ఎరువులకు కంపెనీలు రైతులకు అవసరం లేని రసాయన ఎరువులను కొనుగోలు చేస్తేనే యూరియా సరఫరా చేస్తామని ఆంక్షలు విధిస్తుండటంతో యూరియా కొరత ఏర్పడింది. యాసంగిలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 1.25లక్షలకు పైగా ఎకరాల్లో వరిసాగు చేశారు. 81వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేశారు. ఈ పైర్లకు యూరియా వాడకం కూడా కీలకంగా ఉంటుంది. ఇంకా వేలాది ఎకరాల్లో వరినాట్లు వేస్తున్నారు. యాసంగిలో ఇప్పటివరకు 58,101మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావల్సి ఉండగా 33,246మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చింది. అధికారులు ఇచ్చిన ప్రతిపాదనల మేరకు ఇంకా 24,855మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రావల్సి ఉంది. అలాగే డీఏపీ 30,768మెట్రిక్ టన్నులకుగానూ 11,143మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చింది. ఇంకా 19,625మెట్రిక్ టన్నుల డీఏపీ రావల్సి ఉంది. ఎంవోపీ 15,311మెట్రిక్ టన్నులకుగానూ 2,412మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చింది. ఎనపీకేఎసకు చెందిన 62,400మెట్రిక్ టన్నులకుగానూ 34,483మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చింది. 27,917మెట్రిక్ టన్నులు రావల్సి ఉంది. మొత్తంగా అన్నిరకాల ఎరువులు కలిపి 1,67,780మెట్రిక్ టన్నులు రావల్సి ఉండగా 83,322మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చింది.

# సాగుకు కోతలు-కార్పొరేట్లకు ఊతం

డెబ్బయి శాతం ప్రజలు ఆధారపడ్డ వ్యవసాయరంగానికి బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసింది. సాగు పద్దులో అన్నింటికీ కోతలు పెట్టింది. సంక్షోభం, ఆపై మాంద్యం ప్రభావంతో సేద్యపురంగం కుదేలవగా, కోవిడ్ విలయం తోడు కావడంతో రైతుల, వ్యవ సాయ కార్మికుల, గ్రామీణ ప్రజల జీవనోపాధి దెబ్బతింది. కార్పొరేట్లకు ఎన్ని ఉద్దీపన పథకాలిచ్చినా పారిశ్రామిక వృద్ధి పెరగలేదు. కానీ కోవిడ్ క్లిష్ట సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థను ఆదుకున్నది ఒక్క వ్యవసాయమే. మోడీ ప్రభుత్వం అదేమీ పట్టించుకోకుండా ఆ రంగానికి 2023-24 బడ్జెట్‌లో కత్తెర పెట్టింది. మరోవైపు వ్యవసాయరంగ కార్పొరేటీకరణకు నడుంకట్టింది. విరివిగా ప్రకృతి సేద్యం, డ్రోన్ల వాడకం, స్టార్టప్‌లకు ప్రత్యేకనిధి, సహకారరంగంపై కేంద్ర పట్టు బిగింపునకు మరిన్ని చర్యలు చేపడతామని ప్రకటించింది. ప్రత్యామ్నాయ ఎరువుల ప్రోత్సాహానికి 'పిఎం-ప్రణామ్' అనే పథకాన్ని ప్రతిపాదించింది. డెయిరీ, ఫిషరీస్ సహా వ్యవసాయ రుణ లక్ష్యాన్ని రూ.20 లక్షల కోట్లుగా సర్కారు పేర్కొంది. కాగా బ్యాంక్ రుణాలు వాస్తవ సాగుదారులకు అందట్లేదు. గత బడ్జెట్‌కు ఇప్పటికి వ్యవసాయానికి రూ.28 వేల కోట్లకుపైన కోత పడింది. 2022-23లో 1,51,521 కోట్లు ప్రతిపాదించారు. అప్పటి మొత్తం బడ్జెట్‌లో 3.84 శాతం. 2023-24లో 1,44,214



కోట్లు అన్నారు. మొత్తం బడ్జెట్‌లో 3.20 శాతం మాత్రమే. మునుపటి కంటే 0.64 శాతం తగ్గింది. తగ్గుదల సుమారు 28 వేల కోట్లు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేసేందుకంటూ అమలు చేస్తున్న పిఎం కిసాన్, విపత్తుల వలన పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునే క్రాప్ ఇన్సూరెన్స్, రైతులకు కనీస మద్దతు ధర, పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు ఉపకరించే ఫుడ్ సబ్సిడీ, తిండిగింజల సేకరణ పద్దుకూ కోతలే పెట్టారు. ఎరువుల సబ్సిడీకీ కత్తెరలే. ఎంఎస్‌పి గ్యారంటీకి చట్టబద్ధత కోసం రైతులు ఉద్యమిస్తుండగా బడ్జెట్‌లో ఆ అంశం మాటమాత్రమైనా ప్రస్తావించలేదు.

# రూ.87 కోట్ల ఆస్తిని రూ.11 కోట్లకే కొట్టేశారు?

## - వైకాపా ఎమ్మెల్యే తీరుపై విమర్శలు- సామాజిక మాధ్యమాల్లో ప్రచారం- అన్యాయం జరిగిందన్న ఆవేదనతో కళాశాల ఛైర్మన్ ఆత్మహత్య!

నరసరావుపేట :పల్నాడు జిల్లా వైకాపా వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు.. విజయవాడ కెనరా బ్యాంకు ఏజీఎం విజయరామ రాజుతో కుమ్మక్కై నాదెండ్ల మండలం సాతులూరులోని అమరా ఇంజినీరింగ్ కళాశాల భవనాలను చౌకగా దక్కించుకున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. బ్యాంకు అధికారులు అన్యాయం చేశారని ఆరోపిస్తూ కళాశాల ఛైర్మన్ అమరా వెంకటేశ్వరరావు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించి, మంగళవారం మృతి చెందడంతో ఈ ఉదంతం కలకలం సృష్టిస్తోంది. రూ. 87 కోట్ల విలువైన ఆయన ఆస్తిని వేలంలో బిడ్డర్లను భయపెట్టి రూ. 11 కోట్లకే సొంతం చేసుకున్నారని, మృతుని కుటుంబ సభ్యులతో వైకాపా నేతలు బేరసారాలు సాగిస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ కళాశాల భవనాలను ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు దక్కించుకున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని తిరుమల ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి రావెల సత్యనారాయణ తెలిపారు. తాము జనవరి 16న వేలంలో వెంకటరమణ ఛారిటబుల్ ట్రస్టు తరఫున పాల్గొన్నామని, బ్రహ్మనాయుడుతో పాటు దండా బ్రహ్మానందం, బత్తిన నాగేశ్వరరావు, డాక్టర్ నలబోతు వెంకట్రావు అందులో భాగస్వాములని చెప్పారు. కొన్నేళ్లుగా అమరా కళాశాల భవనాలను కెనరా బ్యాంకు అధికారులు వేలం వేస్తున్నా ఎవరూ ముందుకు రాలేదని తెలిపారు. కళాశాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తాము వేలంలో పాల్గొన్నామని వివరించారు. రూ. 11.06 కోట్లకు రూ. 20 వేలు కలిపి బిడ్డు వేశామన్నారు. అయితే రూ. 87 కోట్ల విలువైన




ఆస్తిని తక్కువకే దక్కించుకున్నామనే ప్రచారం నిజం కాదని చెప్పారు. ఇప్పటికైనా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు కోరితే తాము విరమించుకునేందుకు సిద్ధమని చెప్పారు. వేలం సందర్భంగా కోర్టులో కేసులు వేసిన వెంకటేశ్వరరావు తమను సంప్రదించినా విరమించుకునేవారమని పేర్కొన్నారు. వెంకటేశ్వరరావు ఆత్మహత్యకు పాల్పడటం తమను కలిచివేసిందని తెలిపారు. అమరా ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ అమరా వెంకటేశ్వరరావు మృతికి వైకాపా నేతలే కారణమంటూ తెదేపా నేతలు చేస్తున్న విమర్శలు అర్థరహితమని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని నరసరావుపేట వైకాపా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీవాసరెడ్డి మంగళవారం రాత్రి విలేకరులతో అన్నారు. బ్యాంకు అధికారులు తమకు అన్యాయం చేశారని వెంకటేశ్వరరావు భార్య చెప్పినా ఇంకా తెదేపా నేతలు తమపై ఆరోపిస్తున్నారని ఆరోపించారు.

# దర్జాగా.. ఆలయ భూమి కబ్జా?

ధర్మవరం:రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ దేవాదాయశాఖ భూమి కబ్జాకు గురవుతున్నా.. సంబంధిత శాఖాధికారులు చోద్యం చూస్తున్నారు. ఇదేమని ప్రశ్నించిన రెవెన్యూ అధికారులపై అక్రమార్కులు దౌర్జన్యానికి దిగుతున్నారు. తాడిమర్రి మండల పరిధిలోని కునుకుంట్ల గ్రామంలో పలు ఆలయాలకు సంబంధించి సుమారుగా యాభై ఎకరాలకు పైగానే దేవాదాయశాఖ భూములున్నాయి. వీటిలో భాగంగా శ్రీనీలకంఠేశ్వర స్వామి ఆలయానికి సర్వే నెంబరు 457లో 8 ఎకరాల 49 సెంట్ల భూమి ఉంది. గ్రామానికి చెందిన కొంతమంది రెండ్రోజులుగా ఇతర ప్రాంతాల నుంచి ట్రాక్టర్లు ఏర్పాటు చేసి ఈ పొలాల్లోకి మట్టి తోలుతున్నారు. ఈ భూమి పక్కనే వారి సొంత భూములు ఉండటంతో వాటిలో కలుపుకొనేందుకు చదును చేసుకుంటున్నారు. 1933కు ముందు నార్పల మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన చిన్న రంగప్ప, పెద్ద రంగప్ప కుటుంబీకులు ఆలయానికి 8.49 ఎకరాల భూమిని తమ సొంత ఖర్చుతో కొనుగోలు చేసి స్వామివారి పేరిట రాసిచ్చారు. ఈ భూముల నుంచే వచ్చే ఆదాయంతో స్వామికి ధూపదీప నైవేద్యాలు ఏర్పాటు చేయాలని దాతలు భావించారు. కానీ, దేవుళ్ల భూములకే అక్రమార్కులు ఎసరు పెడుతున్నారు. శ్రీనీలకంఠేశ్వర స్వామి భూములు గ్రామానికి సమీపంలో ఉన్నాయి. ఈ గ్రామంలో భూగర్భ జలాలు మెండుగా ఉంటాయి. దీంతో ఎక్కువమంది రైతులు చీనీ పంటలే సాగు చేస్తుంటారు. అందువల్ల ఈ గ్రామంలో భూముల ధరలు రూ.లక్షల్లో పలుకుతాయి. గ్రామానికి దగ్గర్లో ఉంటే ఎకరా భూమి రూ.30 లక్షలకు పైగానే అమ్ముడవుతోంది. అంటే నీలకంఠేశ్వరస్వామి ఆలయ భూములు రూ.3 కోట్లకు పైగానే ధర పలుకుతాయి. రూ.కోట్లు విలువ చేసే భూములు కబ్జాకు గురౌతున్నా సంబంధితశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఎండోమెంట్ శాఖాధికారులు దేవాదాయశాఖ భూముల నిర్వహణను పట్టించుకోకపోవడంతో ఇలా కబ్జాలకు గురౌతున్నాయని, కనీసం



భూములున్నాయనే విషమైన తెలుసా అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. దేవదాయశాఖ భూమిని ఆక్రమించుకుంటున్నారని గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సోమవారం గ్రామ వీఆర్వోతో సహా నలుగురు సిబ్బంది అక్కడికి వెళ్లారు. ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ఎటువంటి వ్యవసాయ పనులు చేపట్టకూడదని తెలిపారు. దీంతో వారు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. 'మీ దగ్గర ఏవైనా రికార్డులుంటే చూపించాలని, లేకుంటే మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని మీపై కేసులు పెడతాం' అని హెచ్చరించారు. ఈ సంఘటనకు వారు భయపడి అక్కడి నుంచి వెనక్కు వచ్చేశారు. లింగారెడ్డి అనే అధికార పార్టీ నాయకుడు (గ్రామ సర్పంచి భర్త) భూమి ఆక్రమణపై తహసీల్దార్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కష్టాలు తీర్చాలని దేవుణ్ని వేడుకుంటాం. అదే దేవుడికే కష్టాలు వస్తే ఎవరితో చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉందని వాపోయారు. స్వామి మాన్యాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరారు. దేవాదాయ, ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. కునుకుంట్ల గ్రామంలో దేవాదాయశాఖ భూమి ఆక్రమణపై గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటాం.

# వీఆర్వోలకు తగ్గిన బాధ్యతలు!




అమరావతి: గ్రామ రెవెన్యూ అధికారులకు బాధ్యతలు తగ్గిస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేయడాన్ని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం స్వాగతించింది. ఈ మేరకు ఓ ప్రకటన జారీ చేసింది. ఇప్పటివరకు గ్రామ రెవెన్యూ అధికారులు సుమారు 50 రకాల విధులు నిర్వహించాలన్న నిబంధనలు ఉన్నాయి. కొత్తగా గ్రామ/వార్డు సచివాలయాలు వచ్చిన అనంతరం 2019లో వార్డు రెవెన్యూ సెక్రటరీకి ఓటర్ల జాబితా తయారీ, ఎన్నికల విధులతో కలిపి సుమారు 44 రకాల బాధ్యతలు అప్పగించారు. అలాగే విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ (గ్రేడ్-1, గ్రేడ్-2)కు కేటాయించిన జాబ్‌ఛార్టులో ఎన్నికల విధులతో పాటు 32 రకాల బాధ్యతలు కేటాయించారు. 2007లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రకారం గ్రామ రెవెన్యూ అధికారుల విధులు సుమారు 50 వరకు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇందుకు సంబంధించిన జీఓలు సవరిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. గ్రామ/వార్డు సచివాలయాల్లో పనిచేసే గ్రామ రెవెన్యూ అధికారులు, వార్డు రెవెన్యూ సెక్రటరీలకు 13 రకాల విధులతో ఉమ్మడి జాబ్ ఛార్టును ఖరారు చేస్తూ రెవెన్యూ శాఖ సోమవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఎన్నికల విధులు, ఓటర్ల జాబితా తయారీ, విపత్తులు (అగ్నిప్రమాదాలు, తుపాను), మ్యుటేషన్లు, రీ-సర్వే, రెసిడెన్సీ, స్థానిక సర్టిఫికెట్ల జారీ, స్పందన కార్యక్రమాలకు యథావిధిగా హాజరుకావాల్సి ఉంది. పూర్వ ఉత్తర్వులతో పోలిస్తే విధుల నిర్వహణలో ముఖ్యంగా అంటువ్యాధుల నివారణ చర్యలు, వివాహాల తప్పనిసరి నమోదు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల వారీగా జాబితాల రూపకల్పన, పోలీసు విధులు, ఉపాధి హామీ పథకం, ఇతర వాటిల్లో వెసులుబాటు లభించింది. జాబ్‌ఛార్టులో పేర్కొన్న విధులకు హాజరయ్యేందుకు ఇవ్వాలని వీఆర్వో, వార్డు రెవెన్యూ సెక్రటరీలకు రెవెన్యూ శాఖ స్పష్టం చేసింది. జాబ్‌ఛార్టులో పేర్కొన్న నిబంధనలు జిల్లాల నుంచి మండలాల వరకు అమలు జరిగేలా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని రెవెన్యూ గ్రామ అధికారుల సంఘం అధ్యక్షుడు రవీంద్రరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# దుర్గంలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా?



రాయదుర్గం:పట్టణంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. కొండలు, గుట్టలను తవ్వి మట్టి తరలిస్తూ రూ.లక్షలు ఆర్జిస్తోంది. నిత్యం పదుల ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నప్పటికీ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోవడంతో అక్రమార్కులకు అధికారుల అండదండలు మెండుగా ఉన్నాయనే సందేహాలు వస్తున్నాయి. అధికారుల కళ్లముందే మట్టి తరలిస్తున్నా ఎక్కడి నుంచి, ఎందుకు, ఎవరు తరలిస్తున్నారనే విచారణ సైతం చేయడం లేదు. పట్టణంలోని బీటీపీ లేఅవుట్ జగనన్న కాలనీ కింది భాగంలో కొండకు ఆనుకొని మట్టిని తరలిస్తున్నారు. వారం రోజులుగా ఈ తతంగం నడుస్తున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. నిత్యం రెండు మూడు పొక్లెయిన్లతో పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో వరుసగా మట్టిని తరలిస్తున్నారు. బీటీపీ లేఅవుట్ ఇందిరమ్మ కాలనీలో సిరిగేదొడ్డికి వెళ్లే దారితో పాటు బీటీపీ రోడ్డు కింది వైపున ఉన్న జగనన్న కాలనీ కింది భాగంలో ఉన్న కొండను రాత్రి పగలు అనే తేడా లేకుండా నిత్యం తవ్వేస్తున్నారు. నిత్యం పదుల సంఖ్యలో వెళ్లేందుకు వీలుగా దారి ఏర్పాటు చేసుకుని ఎవరూ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మట్టి తవ్వాక ఏర్పడ్డ గుంతల్లోకి పెద్ద పెద్ద బండరాళ్లను పొర్లించి కనపడకుండా ముళ్ల కంపలు వేసేస్తున్నారు. దీంతో పాటు చుట్టుపక్కల ఎవరూ రాకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకుంటున్నారు. కొద్ది మంది అధికార పార్టీకు చెందిన నాయకులు మట్టి తరలింపునకు సహకరిస్తున్నారు. అడ్డుకోవాల్సిన అధికారులు అధికార పార్టీ నాయకుల చేతిలో కీలు బొమ్మలుగా మారారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మట్టి తరలింపును అడ్డుకునేందుకు వెళ్లగా తనకు సంబంధించిన భూమిలో మట్టి అమ్ముకుంటున్నానని అధికారులతో వాదనకు దిగుతున్నాడు. బుధవారం ఉదయం అతడి పొలాన్ని, ఆరు ఎకరాల విస్తీర్ణం ఉన్న కొండ ప్రాంతాన్ని సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేసి, కొండను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటాం.

# ఇరాన్ క్షిపణి స్థావరంపై మొస్సాద్ సీక్రెట్ ఆపరేషన్..!


ఇరాన్ లో ఇస్ఫహాన్ నగరంలో అత్యంత రహస్యంగా నిర్వహిస్తున్న ఓ ఆయుధ కర్మాగార భవనంపై గతవారం ఓ భారీ పేలుడు చోటు చేసుకొంది. అదే రోజు కొన్ని గంటల వ్యవధిలోనే అజర్బహార్‌లోని చమురు కేంద్రంలో భారీ మంటలు చెలరేగాయి. ఈ దాడులు ఎలా జరిగాయి..? ఎవరు చేశారు..? అక్కడేం ఉందనే విషయాలు వెంటనే ఇరాన్ బాహ్య ప్రపంచానికి వెల్లడించలేదు. ఇస్ఫహాన్‌లో దాడికి మూడు డ్రోన్లు వస్తే.. రెండింటిని కూల్చివేశామని మాత్రమే వెల్లడించింది. అమెరికాలోని పత్రికలు మాత్రం ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ సైలెంట్‌గా ఈ దాడిని నిర్వహించిందని కథనాలు వెలువరించాయి. మొస్సాద్ మాత్రం ఎప్పటిలానే మౌనం వహించింది. ఈ ఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత ఇజ్రాయెలే( ఈ దాడికి పాల్పడిందంటూ ఇరాన్ గగ్గోలు పెట్టడం మొదలుపెట్టింది. ఆ దేశ అధికారిక వార్తా సంస్థ ఐఎస్ఎన్ఏ ఈ మేరకు ప్రకటించింది. తమ ప్రాథమిక దర్యాప్తులో ఈ దాడి ఇజ్రాయెల్ పనే అని తేలిందని ఇరాన్ ఐరాస దూత అమిర్ సయీద్ ఇర్వానీ పేర్కొంటూ.. ఐరాస చీఫ్‌కు లేఖ రాశారు. దేశభద్రతను కాపాడుకొనే హక్కు తమకు ఉందని.. ఇజ్రాయెల్ చేసే తప్పులకు అవసరమైన చోట తగినట్లు ప్రతిస్పందిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఘటనలతో పశ్చిమాసియా నివురుగప్పిన నిప్పులా మారింది. ఇస్ఫహాన్‌లో రెండు క్షిపణి అభివృద్ధి కేంద్రాలు ఉన్నాయి. వీటితోపాటు మరో రెండు క్షిపణి సాంకేతికతకు సంబంధించిన సంస్థలు కూడా ఇక్కడి నుంచి పనిచేస్తున్నాయని లండన్‌లోని ఇంటర్నేషనల్



ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్ట్రాటజిక్ స్టడీస్ పేర్కొంది. ఈ నగరంలో మరో నాలుగు అణు ప్రయోగశాలలు కూడా నిర్వహిస్తున్నారు. తాజాగా దాడి జరిగిన ప్రదేశం ఇరాన్ హైపర్‌సోనిక్ క్షిపణి అభివృద్ధి కేంద్రం కావొచ్చని మొస్సాద్ మాజీ చీఫ్ డానీ యాటమ్ ఇజ్రాయెల్ ఆర్మీ రేడియోలో సోమవారం పేర్కొన్నారు. ఇరాన్ వద్ద దాదాపు 3,000 బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయని.. వీటిల్లో కొన్ని టెల్ అవీవ్‌ను కూడా చేరుకోగలవని ఆయన తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాలు ప్రయోగించకుండా అడ్డుకోవడమే ఇజ్రాయెల్ తొలి ప్రాధాన్యం. ఇజ్రాయెల్ రెండు పనులు చేయాలి. ఇరాన అణ్వాయుధాల తయారీని ఆపడం.. వాటిని ప్రయోగించే వ్యవస్థలు ఆ దేశానికి దక్కకుండా చేయడమని ఇంటర్నేషనల్ క్రైసిస్ గ్రూప్‌లోని డైరెక్టర్ అలీవేజ్ వివరించారు. దీనికి తోడు ఇరాన్ అభివృద్ధి చేసిన పలు రకాల ఆయుధాలను సిరియా, లెబనాన్, పాలస్తీనాకు సరఫరా చేయడం తలనొప్పిగా మారింది.

# కాగితాల్లోనే పారిశుద్ధ్య పరికరాలు

అనంతపురం,: చీపురు పుల్ల, సబ్బు బిల్ల కాదేదీ అవినీతికి అనర్హం అని అనంత నగరపాలక సంస్థ అధికారులు నిరూపిస్తున్నారు. కొందరు సిబ్బంది ప్రతి పనిలో సొంత లాభం చూసుకుంటున్నారు. పారిశుద్ధ్య కార్మికుల కోసం కొనుగోలు చేసిన పరికరాల్లో భారీగా అవినీతి జరిగినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. కార్మికుల కోసం ఎన్ని పరికరాలు కోలుగోలు చేశారు? ఎంతమందికి సరఫరా చేశారనే అంశాలపై నగరపాలక సంస్థ అధికారుల వద్ద సరైన లెక్కలు లేవు. తమకు పరికరాలు ఇవ్వాలంటూ కార్మికులు ఇప్పటికే పలుమార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టినా అధికారుల్లో చలనం లేదు. నగరపాలక సంస్థ సంవత్సరం కిందట చీపుర్లు కొనుగోలు చేసింది. కమీషన్లకు కక్కుర్తి పడిన అధికారులు నాసిరకం చీపుర్లు కొన్నారు. దీంతో కార్మికులు వాటిని తీసుకోవడానికి నిరాకరించారు. ఫలితంగా అవి ఓ గదిలో బూజు పట్టి, పుచ్చిపోతున్నాయి. ఇచ్చిన కొద్ది రోజులకే చీపుర్లు విరిగిపోతుండటంతో సొంత డబ్బులు పెట్టి కొత్తవి కొంటున్నారు. గంపలు కూడా నాణ్యత లేకపోవడంతో వాటినీ తీసుకోవడానికి ససేమీరా అంటున్నారు. నగరంలో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలంటే తగిన సంఖ్యలో కార్మికులతో పాటు వారికి అవసరమైన పరికరాలు కూడా అందుబాటులో ఉండాలి. నిబంధనల



మేరకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేసే కార్మికులకు చీపుర్లు, పారలు, బ్లీచింగ్, ఫినాయిల్, గమ్‌బూట్లు, కొబ్బరినూనె, ఏకరూప దుస్తులు, సబ్బులు సరఫరా చేయాలి. వీటిని కొనుగోలు చేయడానికి ఏటా బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారు. ఏయే వస్తువు ఏ ప్రమాణంలో ఉండాలనే దానిపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. అయితే కమీషన్లకు అలవాటు పడిన అధికారులు వాటిని తుంగలో తొక్కుతున్నారు. సరఫరాదారులతో వాటాలు మాట్లాడుకుని వస్తువుల నాణ్యతను డ్రైనేజీలో కలిపేస్తున్నారు. అవినీతిపై వివరణ అడిగితే మాటదాటేస్తున్నారు.

# మూల్యాంకనం లోపాల మయం!

## విశ్వవిద్యాలయాల్లో గాడి తప్పుతున్న ప్రక్రియ..?




అమరావతి: విశ్వవిద్యాలయాల్లో జవాబుపత్రాల మూల్యాంకనం గాడి తప్పుతోంది. పరీక్షల నిర్వహణ, కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంపై వర్సిటీలకు ఏకీకృత విధానం లేదు. ఇటీవల కాగ్ నివేదిక సైతం మూల్యాంకనంలో లోపాలను ఎత్తి చూపింది. పునర్ మూల్యాంకనం కూడా పక్కాగా ఉండటం లేదు. మొదట పరీక్షల్లో తప్పి.. పునర్ మూల్యాంకనంతో ఉత్తీర్ణులవుతున్న వారి సంఖ్య ఏకంగా 40% నుంచి 50% వరకు ఉంటోంది. పైగా 20 ఏళ్ల నాటి పట్టాలు, మార్కులు దిద్దిన మెమోలూ కొన్ని చోట్ల వెలుగుచూస్తుండటం గమనార్హం. ఇలాంటి ఘటనలతో విశ్వవిద్యాలయాల ప్రతిష్ఠ మసకబారుతోంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో బీఈడీలో 52 మంది పునర్ మూల్యాంకనానికి దరఖాస్తు చేస్తే 30 మంది మార్కుల్లో మార్పు చోటుచేసుకుంది. పీజీలో ఒక కోర్సుకు 80 మంది దరఖాస్తు చేసుకుంటే 52 మందికి మార్కులు పెరిగాయి. మార్కుల్లో మార్పు 50 శాతానికి మించి ఉండడం ఆందోళనకరం. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గతంలో ఫెయిలైన విద్యార్థికి కంప్యూటర్‌లో మార్కులు దిద్ది ఉత్తీర్ణులైనట్లు పరీక్షల విభాగం మెమో జారీ చేసింది. సదరు విద్యార్థి పట్టా తీసుకునే క్రమంలో వర్సిటీ అధికారులు ఈ తప్పిదాన్ని గుర్తించారు. దీనిపై న్యాయ వివాదం నడుస్తోంది. ఇలాంటి ఘటనే శ్రీ వేంకటేశ్వర వర్సిటీలోనూ వెలుగు చూసింది. ఇటీవల జేఎన్‌టీయూ, అనంతపురంలో కొన్ని ఖాళీ పట్టాలు కనిపించకుండా పోయాయి. ఆ తర్వాత అవి దొరికినట్లు ప్రచారం చేశారు. దీనిపై ఎలాంటి విచారణ చేపట్టకపోవడంపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆంధ్ర, ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయాల్లో జవాబుపత్రాల మూల్యాంకనం బాగోలేదని కాగ్ హెచ్చరించింది. 2014-19 కాలంలో ఎస్వీయూలో యూజీ కోర్సుల్లో పునర్ మూల్యాంకనానికి 8 వేల మంది దరఖాస్తు చేయగా.. వీరిలో 6 వేల మంది ఉత్తీర్ణులయ్యారు. అప్పట్లో యూజీ సెమిస్టర్-1 పరీక్షల్లో 7 పేపర్లు, సెమిస్టర్-6లో 9 పేపర్లలో ముగ్గురు విద్యార్థులకు 'సున్నా' మార్కులు రాగా.. ఆ తర్వాత ఉత్తీర్ణులైనట్లు ప్రకటించారు. మూల్యాంకనం, పునర్ మూల్యాంకనంపై కాగ్ విశ్వాసం లేదని పేర్కొందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

# పనులు పూర్తయినా నిధుల విడుదలేదీ?

బాపట్ల జిల్లా: రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయాల పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం ద్వారా చేపట్టే పనుల బిల్లులు ఏమాత్రం జాప్యం లేకుండా మంజూరు చేస్తామని సాక్షాత్తూ సిఎం జగన్ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జుల సమావేశంలో హామీ ఇచ్చారు. సిఎఫ్ఎమ్ఎస్‌తో సంబం ధం లేకుండా పాత పద్ధతిలో బిల్లుల చెల్లింపులు జరుపుతా మన్నారు. అయితే ఈ నిధులు పొందేందుకు ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు తమ నియోజకవర్గాల్లో గడప గడపకూ తిరగాల్సి ఉంటుందని చెప్పారు. అలా సచివాలయాల పరిధిలో ఉన్న మొత్తం ఇళ్ల సందర్శన పూర్తయ్యాక అక్కడ అభివృద్ధి పనులు చేపట్టేలా, అనుమతులు వచ్చేలా ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం జోడించింది. దీంతో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు చెమటోడ్చి గడప గడపకూ తిరుగుతున్నారు. ఈ నిధులతో చేపట్టే రూ.5 లక్షల లోపు పనులను టెండర్లు వేయడం కాకుండా నామినేషన్ పద్ధతిలో చేపట్టే అవకాశం ఉండడంతో స్థానిక నేతలు, తమ అనుచరుల ద్వారా పనులు చేపట్టారు. పనులు అయితే పూర్తయ్యాయి కాని బిల్లులు మాత్రం ఎప్పుడు విడుదల అవుతాయో అర్థం కాని స్థితి నెలకొంది. దీంతో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జుల మాటలు నమ్మి లక్షల రూపాయలు అప్పులు తెచ్చి పనులు చేపట్టిన చోటా మోటా వైసిపి నేతలు దిక్కు తోచని పరిస్థితిలో ఉండి తమ ప్రభుత్వాన్నే తిట్టుకుంటున్న దుస్థితిలో వారున్నారు. రెండేళ్ల క్రితం నియోజకవర్గాల్లో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్ర భవనాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అలా సచివాలయాల పరిధిలో ఉన్న మొత్తం



ఇళ్ల సందర్శన పూర్తయ్యాక అక్కడ అభివృద్ధి పనులు చేపట్టేలా, అనుమతులు వచ్చేలా ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానం జోడించింది. దీంతో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు చెమటోడ్చి గడప గడపకూ తిరుగుతున్నారు. ఈ పనులన్నీ దాదాపుగా వైసిపి నేతలు, ప్రజా ప్రతినిధులు అప్పట్లో చేపట్టారు. ఒక్కొక్క భవన నిర్మాణం కోసం నేతలు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఖర్చు చేశారు. కానీ నేటికీ సగం బిల్లులు కూడా మంజూరు కాలేదు. దీంతో ఆ భవనాలన్నీ అసంపూర్తిగానే ఉండిపోయాయి. ఇలాంటి నేపథ్యంలో గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఎవరూ ముందుకు రాలేదు. బిల్లుల మంజూరులో జాప్యం ఉండదని చెప్పడంతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఇప్పుడు కూడా అదే సమస్య పునరావృతం అయ్యింది.

# పోలవరానికి దిగులు..

**కేంద్ర బడ్జెట్‌లో రిక్తహస్తం**
**నిధులు సాధించలేకపోతున్న జగన్ సర్కార్**
**ఇలాగైతే 50 ఏళ్లకైనా పూర్తయ్యేనా?**
**కర్ణాటకలోని అప్పర్ భద్రకు రూ.5,300 కోట్లు**



అమరావతి: రాష్ట్రానికి ఎంతో కీలకమైన పోలవరం ప్రాజెక్టుకు జగన్ ప్రభుత్వం కేంద్రం నుంచి ఎలాంటి నిధులూ సాధించలేకపోతోంది. జాతీయ హోదా దక్కినా నిధులు చిక్కడం లేదు. అదే సమయంలో కర్ణాటకలోని అప్పర్ భద్రకు జాతీయ హోదా ఇవ్వడంతో పాటు ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ. 5,300 కోట్లు కేటాయించడం గమనార్హం. పైగా ఆ ప్రాజెక్టు నిర్మాణం వల్ల దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నష్టపోతుంది. ఒకవైపు నష్టం కలిగించే ప్రాజెక్టును నిలువరించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. మరోవైపు పోలవరానికీ నిధులూ సాధించలేకపోతోంది. కేంద్ర బడ్జెట్‌లో పోలవరం ఊసే ఎత్తలేదు. అప్పర్ భద్రకు నిధుల గురించి ఆర్థికమంత్రి ప్రస్తావించారు. యూపీ, ఎంపీల ఉమ్మడి ప్రాజెక్టు కెన్‌బెత్వాకు రూ. 3,500 కోట్లు కేటాయించారు. 'రాష్ట్రంలో అన్ని ఎంపీ స్థానాల్లో గెలిపించండి ప్రత్యేక హోదాతో సహా సర్వం సాధిస్తామని' పదేపదే చెప్పిన జగన్ ఆఖరికి రాష్ట్ర విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా పేర్కొన్న పోలవరానికి కనీస స్థాయిలో కూడా నిధులు తీసుకురాలేకపోతుండడం విశేషం. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలంటే ఇంకా రూ. 25,000 కోట్లకు పైగా అవసరం. అలాంటిది ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం ఇచ్చింది రూ. 478 కోట్లు మాత్రమే. దిల్లీ వెళ్లిన ప్రతిసారీ సీఎం జగన్ పోలవరం నిధులపై మాట్లాడినట్లు ప్రకటనలు ఇస్తూనే ఉన్నారు. మరోవైపు ఇంతవరకు రాష్ట్రం వెచ్చించిన నిధుల్లో రూ. 2,873 కోట్లు కేంద్రం రీయింబర్స్ చేయాలి. వాటి విషయం పక్కన పెడితే తాత్కాలికంగా రూ. 10,000 కోట్లు కావాలని అడుగుతున్నా అదీ దిక్కులేదు. కేంద్రం నియమించిన కమిటీ రూ. 5,306 కోట్లకే సిఫార్సు చేసినా రీయింబర్స్ నిధులకూ దిక్కులేదు.. పోలవరం ప్రాజెక్టుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇచ్చిన నిధులు, అవసరమైన నిధులతో పోలిస్తే ఈ ప్రాజెక్టును పూర్తి కావడానికి మరో 50 ఏళ్లు పడుతుంది. ఆలస్యం అయ్యే కొద్దీ పెరిగిపోయే అంచనా వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోకుండానే ఈ పరిస్థితి. ఇక వాస్తవ దృక్పథంతో ఆలోచిస్తే పోలవరం పూర్తి చేయడం సాధ్యమేనా అనే ప్రశ్న వినిపిస్తోంది. ఎగువ రాష్ట్రం కర్ణాటక తలపెట్టిన అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు స్పష్టమైన నీటి కేటాయింపులు లేకున్నా జలసంఘం అనుమతులూ, కేంద్రం జాతీయ హోదా ఇవ్వడంతో పాటు కేంద్ర బడ్జెట్‌లో ఏకంగా రూ.5,300 కోట్ల నిధులూ కేటాయించేయడం ఆందోళన కలిగిస్తోంది. దీని వల్ల రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాలు, కరవు ప్రాంతాలకు భవిష్యత్తులో నీరందక కరవు ఏర్పడే ప్రమాదమూ ఉంది. కృష్ణా ట్రైబ్యునల్ కేటాయింపులు లేకున్నా.. కర్ణాటక రకరకాలుగా నీటి లభ్యతను చూపి ప్రాజెక్టుకు అన్నీ సాధించుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ దీనిపై కేంద్ర జలసంఘానికి, కేంద్ర జల్‌శక్తి శాఖకు అభ్యంతరాలు తెలియజేస్తున్నా రాజకీయంగా గట్టి ప్రతిఘటన ప్రదర్శించడం లేదు. ముఖ్యమంత్రి, మంత్రులు దీనిపై కనీసం పల్లెత్తు మాట అనడం లేదు. బంధం ఉందని బహిరంగంగా ప్రకటించారు. అయితే ఆ బంధాలేవీ రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడటం లేదనేందుకు రాష్ట్రానికి వాటిల్లుతున్న ఇలాంటి నష్టాలే సాక్ష్యం.


# రైతుల సొమ్ము స్వాహా

అనంత: ట్రాన్స్‌కోలో పనిచేస్తున్న ఒక ఏఈ తన తెలివితేటలను ప్రదర్శించి అడ్డంగా దొరికి పోయాడు. రైతులకు పరిహారంగా ఇవ్వాల్సిన మొత్తాన్ని నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి తన ఖాతాలోకి జమ చేసుకున్నాడు. తమ పరిహారం అందకపోవటంతో ఎందుకు విడుదల చేయడం లేదని రైతులు ట్రాన్స్‌కో ఉన్నతాధికారులను ప్రశ్నించటంతో అధికారులు ఆరాతీశారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఉమ్మడి అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు సంబంధించిన ట్రాన్స్‌కో ప్రధాన కార్యాలయం అనంతపురంలోని బళ్లారిరోడ్డులో ఉంది. ఇందులో టీఎల్‌సీ విభాగంలో పనిచేసే ఓ ఏఈ నిధులు నొక్కేశాడు. ఉమ్మడి జిల్లా పరిధిలో భానుకోట నుంచి హిందూపురం వరకు 220 కేవీ విద్యుత్తు లైన్‌ను 60 కిలోమీటర్లు ట్రాన్స్‌కో ఏర్పాటు చేస్తోంది. ఈ లైన్‌కు సంబంధించి రమారమి 330 నుంచి 350 మీటర్ల మేర ఒక టవర్ ఏర్పాటు చేయాల్సి ఉంది. రైతుల భూముల్లో ఒక్కో టవర్ (ఫోర్‌లెగ్స్) ఏర్పాటు చేస్తే రూ. 99 వేలు పరిహారం అందజేస్తారు. అలాగే భూమిలో ఏదైనా పంట సాగుచేసి ఉంటే అందులో టవర్ ఏర్పాటుకు అయ్యే భూమి వివరాల ప్రకారం వ్యవసాయ అధికారుల నివేదికకు అనుగుణంగా నష్టపరిహారం ఇస్తారు. నేరుగా కర్షకుల పేర్ల మీదనే పరిహారం మొత్తం చెక్కుల రూపంలోనే అందజేస్తుంది. వాటిని రైతులు తమకు ఖాతాలున్న బ్యాంకుల్లో అందజేస్తే బ్యాంకు అధికారులు పరిశీలించి నిధులు జమ చేస్తారు. అయితే సదరు ఏఈ రైతుల పేర్లమీద వచ్చిన చెక్కులను తన ఖాతాలోకి మళ్లించుకుని వాడుకున్న విషయంపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంలో ఏఈ ఒక్కడే ఉన్నాడా, లేక బ్యాంకు ఉద్యోగుల సహకారం ఉందా అనే



అంశాలపై ట్రాన్స్‌కో అధికారులు ఆరా తీస్తున్నారు. విషయాన్ని బయటకు పొక్కకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. సదరు ఏఈ విధుల్లో చేరినప్పటి నుంచి తన సహచర ఉద్యోగులతో కొంత మొత్తం అప్పు తీసుకోవటం, తిరిగి చెల్లించకపోవటంతో చెడ్డపేరు తెచ్చుకున్నాడు. రూ. 15 లక్షలపైగా అప్పులు చేసినట్లు ట్రాన్స్‌కో ఉద్యోగులు తెలుపుతున్నారు. రూ. 25 లక్షలకు పైగా స్వాహా చేసినా ట్రాన్స్‌కో అధికారులు మాత్రం గోప్యత పాటించటంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమాలకు పాల్పడిన అధికారిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చినా.. వాటిని వెలుగులోకి రాకుండా కొంతమంది అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఏఈ వ్యవహారంపై అనంతపురం, కర్నూలు ఉమ్మడి జిల్లాల కన్‌స్ట్రక్షన్ ఎస్‌ఈ రామకృష్ణ, అనంతపురం ట్రాన్స్‌కో టీఎల్‌సీ విభాగం డీఈఈ ఉమమాహేశ్వర్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా సమాచారం ఇచ్చే అధికారం తమకులేదని తెలిపారు. కార్యాలయ విషయాలను వెల్లడించలేమని పేర్కొనటం గమనార్హం.

# ఎన్నిసార్లు వచ్చారు... ఏం పరిష్కరించారు?




అంబాజీపేట,: గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుకు నిరసన సెగ తగిలింది. గ్రామంలో ఇప్పటి వరకు సమస్యలు పరిష్కారంకాలేదని...ముఖ్యంగా రహదారులు లేక నానా ఇబ్బందులు పడుతున్నామంటూ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అంబాజీపేట మండలంలోని పసుపల్లి గ్రామంలో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం ఉద్రిక్తతల మధ్యనే సాగింది. గ్రామ పొలిమేర్లలో ఎమ్మెల్యే చిట్టిబాబుతో పాటు పలువురు వైకాపా నాయకులను పసుపల్లివాసులు అడ్డుకున్నారు. ఈ నాలుగేళ్లలో మీరు మా గ్రామానికి ఎన్ని సార్లు వచ్చారు.మా గ్రామ సమస్యలు ఏం పరిష్కరించారని ఎమ్మెల్యేను పలువురు ప్రశ్నించారు. తెదేపా ప్రభుత్వపాలనలో రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన రహదారులే తప్ప వైకాపా ప్రభుత్వ కాలంలో ఒక్క రహదారి కూడా నిర్మించలేదని ప్రశ్నించారు. ఈ సమయంలో స్థానికులు, వైకాపా నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. దీంతో ఒక దశలో ఉద్రిక్తత ఏర్పడింది. ఎమ్మెల్యేను గ్రామంలోకి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు. ఈ సమయంలో కొందరు గ్రామ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఇలా మాట...మాట పెరగడంతో వైకాపాశ్రేణులు కల్పించుకుని గ్రామస్థులకు వ్యతిరేకంగా మాట్లాడటంతో ఇక్కడ గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో పోలీసులు రంగప్రవేశం చేశారు.ఎస్సై చైతన్యకుమార్, స్థానికుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే రాకుండా రోడ్డుపై బైఠాయిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.దీంతో మరోసారి స్థానికులు, ఎస్సై మధ్య తీవ్రవాగ్వాదం జరిగింది.అనంతరం ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇక్కడ రహదారి పనులు చేపడతామని ఎమ్మెల్యే చిట్టిబాబు హామీ ఇవ్వటంతో వివాదం సద్దుమనిగింది.

# నిధులొస్తున్నాయి.. చిత్తశుద్ధి చూపుతారా?



అమరావతి: గిరిశిఖర గ్రామాలు, దట్టమైన అడవుల్లోని కుగ్రామాల్లో నివసిస్తూ అభివృద్ధి ఛాయలకు ఆమడ దూరంలో ఉన్న ఆదిమ జాతి తెగల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే మహత్తర అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ముందుంది. కేంద్రం వీరి సామాజిక, ఆర్థికాభివృద్ధికి మూడేళ్లలో రూ. 15 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు బడ్జెట్‌లో ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఆదిమ జాతి తెగ(పీవీటీజీ)ల జనాభాలో 1.76 లక్షల మందితో ఏపీ 5 స్థానంలో(2011 జనాభా లెక్కల ప్రకారం) ఉంది. ప్రస్తుతం వారి సంఖ్య 3,59,957కు చేరింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదిమ జాతి తెగల అభివృద్ధిపై పక్కా ప్రణాళిక రూపొందించి ముందుకు కదిలితే మూడేళ్లలో కేంద్రం నుంచి రూ. 1000 కోట్లైనా తెచ్చుకునే అవకాశముంది. ఈ నిధులతో సంతృప్తికర స్థాయిలో ఇళ్ల నిర్మాణం, తాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, విద్య, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసుకునే వీలుంది. రహదారులు, టెలికాం కనెక్టివిటీని అందుబాటులోకి తీసుకురావొచ్చు. పోషకాహార లోపాన్ని అధిగమించొచ్చు. యువతకు సుస్థిరాభివృద్ధికి జీవనోపాధి కల్పించొచ్చు. ఇక కావాల్సింది రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నించడమే. ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలకుగాను కేంద్రం గత బడ్జెట్‌లో రూ. 2000 కోట్లు కేటాయించగా...ఈ దఫా దాన్ని రూ. 5,943 కోట్లకు పెంచింది. రానున్న మూడేళ్లకాలంలో 740 ఆదర్శ గురుకులాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 28 ఏకలవ్య ఆదర్శ గురుకులాలున్నాయి. ఇక్కడ 7,087 పిల్లలు చదువుతున్నారు. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం బ్లాక్/తాలుకా లేదా 20వేల ఎస్టీల జనాభా ఆధారంగా ఏకలవ్య గురుకులాలను ఏర్పాటు చేస్తోంది. ఆ నిబంధన ప్రకారం రాష్ట్రంలో నిర్దేశిత ప్రాంతాలకు ఏకలవ్య గురుకులాలు ఏర్పాటు ఇప్పటికే పూర్తయింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం తాలుకా ఆధారంగా కాకుండా రెవెన్యూ డివిజన్ ప్రాతిపదికన గురుకులాలను మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరుతూ మరో 20 ఏకలవ్య గురుకులాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపింది. దీనిపై పట్టుబట్టి కేంద్రాన్ని అడిగితేనే ఇది సాధ్యపడుతుంది.

# అన్ని స్కిల్ హబ్స్‌లో శిక్షణ ప్రారంభించాలి



గుంటూరు : పరిశ్రమల్లో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను నిరుద్యోగ యువతకు శిక్షణందించేలా జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. స్కిల్ హబ్స్, స్కిల్ కళాశాల పనితీరుపై కలక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఎనిమిది స్కిల్ హబ్స్‌లో ఇప్పటికీ శిక్షణా తరగతులు ప్రారంభించని రెండు హబ్స్‌లో 10వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో శిక్షణను ప్రారంభించాలన్నారు. నైపుణ్య శిక్షణకు నిరుద్యోగ యువత నైపుణ్యాభివృద్ధి సంస్థ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించేలా పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపిడిఒలు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నియోజకవర్గాల్లో ప్రతినెలా నిర్వహించే జాబ్ మేళాల్లో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ కమిటీలోని అధికారులందర్నీ భాగస్వామ్యులను చేసి స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించి ముందస్తుగా జాబ్‌మేళాపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. జె.మోహనరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ప్రణయ, ఉపాధి అధికారి రఘు, జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివప్రసాదరెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కె.విజయ రత్నం, మెప్మా పీడీ వెంకటనారాయణ పాల్గొన్నారు.

# ఫీడ్ ఉత్పత్తులపై సుంకం తగ్గించిన కేంద్రం



అమరావతి: సంక్షోభంలో ఉన్న ఆక్వా రంగానికి ఊరట లభించేలా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆక్వాలో మేత తయారీకి ఉపయోగించే వివిధ రకాల ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను తగ్గించింది. ఈ మేరకు పరిశ్రమల యజమానులు రొయ్యలు, చేపల మేత ధర తగ్గిస్తే కిలోకు రూ. 5 వరకు ధర తగ్గుతుందని ఆక్వా రైతులు పేర్కొంటున్నారు. రొయ్యల ఉత్పత్తి, ఎగుమతుల్లో దేశవ్యాప్తంగా ఏపీ తొలిస్థానంలో ఉంది. మొత్తం ఎగుమతుల్లో 60శాతానికిపైగా రాష్ట్రంనుంచే వెళుతున్నాయి. దేశంలో ఉత్పత్తయ్యే మొత్తం చేపల్లోనూ రాష్ట్ర వాటా 30శాతంపైనే. అన్ని జిల్లాల్లో కలిపి 1.38లక్షల మంది రైతులు 5.30 లక్షల ఎకరాల్లో చేపలు, రొయ్యల సాగు చేస్తున్నారని ఇటీవలి ఈ-ఫిష్ సర్వే తేల్చింది. రాష్ట్రంలో ఏటా సగటున రూ. 6వేల కోట్ల మేర మేత వ్యాపారం సాగుతోంది. అయితే నాలుగేళ్లుగా దాణా ధరలు 35శాతానికిపైగా పెరిగాయి. గతేడాదిలోనే ధరలు మూడు సార్లు ఎగశాయి. కిలో ధర రూ. 108 వరకు చేరింది. దీనికితోడు రాయితీ విద్యుత్తు నిలిపేశారు. ఇదే సమయంలో రొయ్యల ధరలు భారీగా పతనమయ్యాయి. వంద కౌంట్ రొయ్య ధర కిలో రూ. 200 దిగువకు పడిపోయింది. అధిక శాతం రైతులు సాగు మానేసి చెరువులు ఎండబెట్టారు. ఈ నేపథ్యంలోనే రొయ్యల మేత ధర తగ్గించే దిశగా కేంద్రం చర్యలు తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యుత్తు రాయితీ వర్తింపజేస్తే ఆక్వా రంగానికి మరింత ఊరట లభిస్తుందనే అభిప్రాయాలున్నాయి.

# జనరంజక పాలన వైసిపితోనే సాధ్యం



జలుమూరు: జనరంజక పాలన వైసిపితోనే సాధ్యమని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ధర్మాన పద్మప్రియ అన్నారు. బొడ్డపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై అరా తీశారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. గతంలో ప్రభుత్వ పథకాలు మంజూరు కావాలంటే మండల కార్యాలయాలు, అధికారులు, నేతల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల ద్వారా జగనన్న మెరుగైన పాలన అందిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో జగనన్నకు ప్రజలంతా అండగా ఉండి మరోసారి సిఎంగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల నుంచి పలు సమస్యలు తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, వైసిపి మండల కన్వీనర్ కనుసు సీతారాం, అల్లాడ చల్లవానిపేట పిఎసిఎస్ చైర్మన్లు పొన్నాన ముసలినాయుడు, పాగోటి రాజప్పలనాయుడు, సర్పంచ్ అంపోలు భాను,వైసిపి నాయకులు మొజ్జాడ శ్యామలరావు, ధర్మాన జగన్మోహన్‌రావు, తండ్యాల సుధబాబు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణకు బ్రేకులు



ముదిగుబ్బ,:కొడికొండ నుంచి మేదరమెట్ల వరకు నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణకు మొదట్నుంచి ఆటంకాలు ఎదురవుతున్నాయి. రూ. 17 వేల కోట్ల అంచనా వ్యయంతో శ్రీసత్యసాయి, కడప, ప్రకాశం జిల్లాల పరిధిలో 332 కి.మీ. మేర నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం చేపడుతున్నారు. భూసేకరణ కోసం సర్వేలు చేప ట్టిన అధికారులు రూ.కోట్ల విలువ చేసే భూములకు రూ.లక్షల్లో పరిహారం ఇస్తామని చెప్పడం తో అన్నదాతలు ఆగ్రహానికి గురవుతున్నారు. ముదిగుబ్బ మండలంలో భూములు కోల్పోతున్న ఓ రైతు ఇటీవల పురుగు మందు తాగేందుకు యత్నించగా పోలీసులు అప్రమత్తమై అడ్డుకున్నారు. తక్కువ ధరలకు భూములు ఇచ్చేదేలేదని రైతులు తెగేసి చెబుతున్నా పరిహారం పెంపుపై అధికారుల నుంచి స్పష్టత రావడం లేదు. శ్రీసత్యసాయి జిల్లాలో మొత్తం 24 రెవెన్యూ గ్రామాల మీదుగా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టేందుకు సర్వేలు చేశారు. ఇందుకోసం సుమారు 736 ఎకరాల భూసేకరణ చేపడుతున్నారు. హైవే నిర్మించేందుకు అలైన్‌మెంట్ సిద్ధం చేయడంతో చుట్టుపక్కల భూములకు ధరలు భారీగా పెరిగాయి. ముదిగుబ్బ మండలంలోని మొలకవేములక్రాస్ సమీపంలో ఎకరం రూ.కోటితో విక్రయాలు జరిగాయి. అలాంటి భూములకు ఎకరా కేవలం రూ. 13 లక్షల పరిహారంతో అడగడంతో ఇచ్చేందుకు రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కొండగట్టుపల్లిలో రూ. 12 లక్షల విలువ చేసే భూముల్ని కేవలం రూ. 2.5 లక్షలకు అడగడంతో అన్నదాతలు ఆగ్రహంతో సర్వేను అడ్డుకున్నారు. రూ. 5 లక్షలకు పరిహారం ఇచ్చేలా ప్రతిపాదనలు పంపుతామని అధికారులు చెబుతున్నా ఇప్పటివరకు సరైన స్పష్టత రాలేదు. మార్కెట్ విలువ కంటే రిజిస్ట్రేషన్ ధర చాలా తక్కువగా ఉండటంతో నష్టపోతున్నామని వాపోతున్నారు. పరిహారం పెంచే వరకు సర్వేలు చేసేందుకు మా భూముల్లోకి రావొద్దంటి అంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశం జిల్లాలోని మేదరమెట్ల వద్ద కోల్‌కతా-చెన్నై ఎన్‌హెచ్ 16వ రోడ్డు నుంచి ప్రారంభమై పులివెందుల మీదుగా సత్యసాయి జిల్లాలోని కొడికొండ చెక్‌పోస్ట్ ఎన్‌హెచ్ 44లో కలుస్తుంది. క్రాస్ వద్ద గ్రీన్‌ఫీల్డ్ హైవే వెళ్లడంతో జంక్షన్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం 100 ఎకరాల భూసేకరణ చేపడుతున్నారు. ముదిగుబ్బ మండలం కొండగట్టుపల్లి వద్ద హైవే ప్రారంభమై దేవరగుడిపల్లి, సానేవారిపల్లి, మొలకవేములక్రాస్, తలుపుల మండలం లక్కసముద్రం, కదిరి మండలం పట్నం గ్రామాల మీదుగా వెళ్లడంతో కొండగట్టుపల్లి సమీపాన మరో జంక్షన్ ఏర్పాటు చేస్తున్నారు.

# వైకాపాలో విభేదాలతో శుద్ధజల కేంద్రం మూత



కనగానపల్లి: కనగానపల్లి మండలంలోని కేఎన్‌పాళ్యం గ్రామంలో అధికార పార్టీ నాయకులు, కార్యకర్త మధ్య విభేదాల కారణంగా శుద్ధజల కేంద్రం మూతపడింది. దీంతో ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. తెదేపా ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద శుద్ధజల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రూ. 3కు బిందె నీటిని అందించేవారు. వైకాపా అధికారంలోకి వచ్చాక కేంద్రం నిర్వహణ బాధ్యతలను ఆ పార్టీ కార్యకర్త ఒకరు చూస్తున్నారు. అతడు ఇల్లు నిర్మించుకోవాలని భావించి ముఖ్య నాయకుల వద్దకు వెళ్లాడు. గ్రామంలో అధికార పార్టీ నాయకులు రెండు గ్రూపులుగా ఉండటం వల్ల ఒకరు అతనికి ఇల్లు మంజూరు చేయాలని, మరొక గ్రూపు నాయకులు ఇవ్వకూడదని చెప్పడంతో కార్యకర్త 20 రోజుల కిందట కేంద్రానికి తాళం వేసి తాళం చెవులను నాయకులకు ఇచ్చి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి కేంద్రం తెరుచుకోలేదు. గ్రామస్థులు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామగిరి మండలంలోని పేరూరు గ్రామానికి వెళ్లి శుద్ధజలం తెచ్చుకుంటున్నారు. మరికొందరు పెన్నానది సమీపంలోని చెలిమల నీటిని తెచ్చుకొని తాగుతున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**